జిల్లాను టూరిజం హబ్‌గా మారుస్తాం..

- కోటలను కలుపుతూ ఫోర్ట్ సర్క్యూట్ ఏర్పాటు చేస్తాం
- రూ. 40 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతాం
- 2025 నాటికి టూరిజం స్పాట్‌గా తెలంగాణ
- రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం



ఓబుల్‌కేశ్వాపూర్‌లో వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్న బుర్రా వెంకటేశం, కుటుంబ సభ్యులు

సండే స్పెషల్ SUNDAY SPECIAL

6

జనగామను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే పనులు ప్రారంభమయ్యాయని, తద్వారా నిరుద్యోగులకు ఉపాధితో పాటు ఈ ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని రాష్ట్ర టూరిజం, కల్చరల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తెలిపారు. ఇటీవల ఆయన స్వగ్రామమైన జనగామ మండలం ఓబుల్ కేశ్వాపూర్‌కు వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు వచ్చిన సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో ప్రత్యేకంగా మాట్లాడారు. రూ.40 కోట్లతో జిల్లాలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. -జనగామ కల్చరల్



బుర్రా వెంకటేశం

ముసురు వాన

- జిల్లాలో ఎడతెరపిలేకుండా వర్షం
- నెలరోజుల తర్వాత కరుణించిన వరుణుడు
- పంటలకు జీవం
- రైతుల్లో హర్షం

9



జనగామ రైల్వే అండర్ బ్రిడ్జి కింద నిలిచిన వర్షపు నీరు



జనగామలో తలపై బ్యాగులతో వెళ్తున్న విద్యార్థులు

రెండో పంటకు నీరందించాలి

- అక్టోబర్ వరకు భగీరథ పనులు పూర్తి కావాలి
- అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి ఆదేశాలు
- కలెక్టరేట్‌లో పనుల పురోగతిపై సమీక్ష

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో రిజర్వాయర్ల ద్వారా చెరువులు నింపి కనీసం రెండో పంటకు నీరందించేలా అధికారులు చర్య తీసుకోవాలని డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో దేవాదుల ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ పనుల పురోగతిపై కడియం శ్రీహరి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్ల ద్వారా చెరువులను నింపే కార్యక్రమానికి ఎలాంటి ఆటంకాలు సృష్టించవద్దని అన్నారు. -జనగామ, ఆంధ్రజ్యోతి

20



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి



WANTED



★ వాచ్‌మెన్, PET మరియు మామిడి తోటలో పనిచేయుటకు (భార్య, భర్త) కావలెను. రంగశాయిపేట, వరంగల్. సంప్ర : 8985786832, 8985786831, 9059928324

AJW-5945

★ Wanted 8th to 10th Physics Tr Male / Female, 6 Periods Salary Rs. 18000 School Timings 8-45 am to 5-15 pm Walk in Interview, Rising Sun School, Kothawada, Wgl. Cont : 8333996260

AJW- 10929

★ Wanted DTP Operator, Primary, Telugu & Hindi, Middle School, Chemistry, Mathematics, Floor Incharge (Lady). Cont : 9392522837, 9392522840, 8686236623

AJW- 10937

★ LKG నుండి IV వ తరగతి విద్యార్థులను 5-30 pm నుండి 8-30 pm వరకు చదివించుటకు అనుభవజ్ఞులైన Lady Tutors కావలెను. సంప్ర : శరత్ ట్యూటోరియల్స్, గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సెల్ : 9949202402

AJW- 2784

★ భారత్ పెట్రోల్ బంక్ (కింగ్స్ వె హోటల్ ప్రక్కన హంటర్ రోడ్ వరంగల్) లో పనిచేయుటకు 18 సంవత్సరాలు పై బడిన స్త్రీ / పురుష అభ్యర్థులు కావలెను. సంప్ర : 9848069232

AJW-240

★ Low Investment, High Profits GPS Tracking & GSM Calling Anti - Theft Security Products for Bike, Car, Home, Office, Warehouse & Personal Security Cell: 7075057057

AJW- 395847

★ GMR సెక్యూరిటీ సర్వీసెస్ నందు వరంగల్, హన్మకొండ, కాజీపేటలో ప్రముఖ షాపింగ్ మాల్, హస్పటల్స్, అపార్ట్‌మేంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్ర: 9908442799, 9949007023

AJW-395957

★ ప్రముఖ ఫైనాన్స్ కంపనీలో పనిచేయుటకు అనుభవము కలిగిన కలెక్షన్ Boys కావలెను. సంప్ర: 7075387304. ఇంటర్వ్యూ తేది: 21-08-2017

AJW-2150

★ శ్రీ కన్సల్‌టెంట్ సంస్థలో పనిచేయుటకు అనుభవం కలిగిన టెలికాలర్స్ (F) & సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M) కావలెను. అర్హత: Any Degree. Cont: 8686968888, 9985751410

AJW-395913

★ మా వెల్‌నెస్ సెంటర్‌లో పని చేయుటకు వాక్చాతుర్యం గల లేడి ఆఫీసర్ ఇంచార్జ్ & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఎలాంటి అర్హత అవసరం లేదు. అమృత థియేటర్ దగ్గర హన్మకొండ, సంప్ర: 9063499966

AJW-395965

★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ హైవేలో రియల్ ఎస్టేట్, మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. వయస్సు-25 పైన జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర: 9704243073

AJW-395844

వరంగల్ ప్రజలకు ఉద్యోగ అవకాశం. వరంగల్ పట్టణం నందు Non Woven ప్రింటింగ్ బ్యాగ్స్/Plastic Covers మార్కెటింగ్ చేయుటకు సేల్స్ ఎక్స్‌క్యూటివ్ కావలెను. వరంగల్ పట్టణం వాసులకు ప్రాధాన్యత ఇవ్వబడును. ఆకర్షణీయమైన జీతం లభించును. Note: No Fees - Direct Job (Only For Gents) విద్యార్హత: 10వ తరగతి నుండి డిగ్రీ. , వయస్సు: 25సం॥ నుండి 35సం॥ **శ్రీరాజా బ్యాగ్స్, డోన్, కర్నూలు జిల్లా.** Contact No: **94406 52285, 99638 62168.**

AJL_390921

WANTED

★ వరంగల్ స్టేషన్ రోడ్ శ్రీదేవి ఎలక్ట్రానిక్ షాపులో పనిచేయుటకు సేల్స్ బాయ్స్ & హెల్పర్స్ కావలెను. సంప్ర: 9866206717

AJW-386899

★ నయీంనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న మెస్‌లో పని చేయుటకు మాస్టర్‌కుక్ మరియు మెస్ వర్కర్స్ కావలెను. సంప్ర: 9700999786

AJW-395966

★ Govt. LIC of India లో అడ్వైజర్‌గా కమీషన్, సాలరీ పై పనిచేయుటకు Male / Female పార్ట్ టైం / ఫుల్ టైం పనిచేయుటకు సంప్రదించండి 8688573605

AJW- 2138

★ కిరాణం షాపులో పనిచేయుటకు అనుభవం కలిగిన గుమస్తాలు కావలెను. వరంగల్ వారికే ప్రాధాన్యత. మణికంఠ కిరాణం, అండర్ బ్రిడ్జి రోడ్, వరంగల్. సెల్: 9908883258

JW-212

★ వరంగల్‌లో గల మా ఆఫీస్ యందు M.S. Office, XML, HTML Typing పరిజ్ఞానం కలిగిన అభ్యర్థులు కావలెను. Note we are Providing our Office Work at Home. Cont: 8686685428, 9059526045

AJW-395807

★ GNM, B.Sc Nursing సిస్టర్స్ కావలెను. 6 గంటలు డ్యూటి, జీతం : 7 నుండి 12 వేలు, శ్రీదేవి హాస్పిటల్, విజయటాకీస్ ప్రక్కన, కాకాజీ కాలని, హన్మకొండ. సంప్ర : 9550155888

AJW- 395975

★ To teach VI to X, Telugu, Hindi, Comp. 1st to 5 th Sci, Eng, Wardens - 4 for E/M. VBHS, Dharmaram, Wgl. Cont : 9441104429, 9014597618

AJW- 405004

★ సక్సెస్ ఫుల్‌గా రన్ అవుతున్న పాఠశాలను మరింత డెవలప్‌మెంట్ చేయడం కోసం ఇన్వేస్ట్‌మెంట్ చేసే సామర్థ్యం ఉన్న పార్ట్‌నర్స్ (వర్కింగ్ / స్లిపింగ్) కావలెను. గోపాల్‌పూర్, హన్మకొండ. సంప్ర : 7981369597

AJW- 395971

★ Wanted Lab Technician and Staff Nurses Sri Sri Neuro Center, Hanamkonda, Cont : 9951682423, 9849942797

AJW- 395969

AUTOMOTIVES



కార్తికేయ కార్స్

★ I 20 Sport's 12, Magna 13, Swift VOI 11,12, Dizer 09, Alto 04, Zen"D"03, I, DLS, 06 Maruthi 800, 01,08, Tavera Ownplate: 07,12, Taxi Plate 13, Opp: Green Wood School Cont: 9849371226, 9000107227

AJW-395841

స్కూటి డ్రైవింగ్ స్కూల్

★ శ్రీమాత స్కూటి డ్రైవింగ్ స్కూల్ స్త్రీలకు స్త్రీచేత డ్రైవింగ్ నేర్పించబడును. వారం రోజులలో నేర్పించబడును. గోపాలస్వామి గుడి దగ్గర, వరంగల్. సంప్ర : 9550875281, 7207358568

AJW- 405002

HOUSE/PLOT/ LAND FOR SALE



★ రెడ్డి కాలనీ - 3 లోని N/F 150 గు॥ల 6 రూములు గల ఇల్లు మరియు కిట్స్ ఎదురుగా 245 గు॥ల (40 X 55), E/F కమర్షియల్ ప్లాట్ కావలసినవారు సంప్ర : 7386679932

AJW-3805

★ HNK అయ్యప్ప గుడి (ములుగురోడ్డు) నిర్మల పైపుల ఫ్యాక్టరి ముందు రోడ్డులో ఇల్లు అమ్మబడును. 100/Sq యార్డ్స్‌లో, 40 ఫీట్ రోడ్డు సింగిల్ బెడ్‌రూమ్ మరియు మీ సొంత స్థలములో S.F.T పద్ధతిలో కట్టి ఇవ్వబడును. సంప్ర: 7207172289

AJW-395962

★ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో అభివృద్ధి చేసిన కుడా ఆమోదించిన లే అవుట్ ప్లాట్ల కై సం.ప్ర : 9032111600

AJW-386969

★ ములుగు ఘణపూర్ మండల కేంద్రంలో సినిమా థియేటర్ దగ్గర ఎకరంన్నర వ్యవసాయభూమి అమ్మబడును. బోర్ సౌకర్యం కలదు. క్లీయర్ టైటిల్. సంప్ర: 9492981983

AJW-395900

★ బీబీనగర్ ఏరియాలో హైవే ప్రక్కన HMDA లే అవుట్‌తో గేటెడ్ కమ్యూనిటిలో కేవలం 28 లక్షల 50 వేలకే ఫుల్ ఫర్నిచర్ హౌస్ (AC, T.V. ఫ్రిజ్, సోఫాసేట్, బడుల్‌కాట్ Ex Free) అమ్మకానికి కలవు. ఓపెన్ ప్లాట్లు కలవు. సంప్ర: 9010230303

AJW-395849

★ ప్రకాశ్‌రెడ్డి పేటలో 250 చ॥గజాల 4 ప్లాట్లు 29 1/2 X 76 Sft 30 Ft రోడ్ గల ప్లాట్లు మరియు 311 చ॥గ॥ ప్లాటు 40 X 70, 20 Ft రోడ్ గల ప్లాటు అమ్మబడును. సంప్ర : 7396864705, 9849630690

AJW-395892

★ Shivanagar రైల్వే స్టేషన్ దగ్గర 40 X 60 ఫ్లాట్ ఉత్తరం ఫేస్ అమ్మబడును. సంప్రదించండి : 9849147469, 7075329428

AJW-395835

★ వరంగల్ గిర్మాజిపేట్‌లో 186 చ॥గ సెమి కమర్షియల్ Ground + 2 Floor Each Floor 1000 Sft (112 గజాలు కన్‌స్ట్రక్షన్ ఏరియా + 76 గజాల పార్కింగ్ ఏరియా. In Prime Location రైల్వేస్టేషన్, చౌరస్తా & హస్పటల్స్. Cell: 9866097209 నో బ్రోకర్స్

AJW-395831

FOR SALE

★ వరంగల్ కాశిబుగ్గ చౌరస్తా 3 ఫ్లోర్లు గల M.S. బ్రదర్స్ రెడిమెడ్ షోరూమ్ ఫర్నిచర్ అమ్మకానికి కలదు. సంప్ర : 9396526555, 7993163634

AJW-405005

★ నర్సంపేట పట్టణంలో గల మేయిన్ రోడ్‌లో జిమ్ సెంటర్ (వ్యాయామశాల) అమ్మబడును లేదా లీజ్‌కు ఇవ్వబడును. ఈ జిమ్ సెంటర్ ద్వారా నెలకు 40 వేలకు పైగా సంపాదించే అవకాశం కలదు. సంప్ర : 7661990506, 9885912122

AJW-395733

★ వరంగల్ సిటి సెంట్రల్ షాపింగ్‌మాల్‌లోని షట్టర్ నెం. 21 E/F 230 Sft గలది అమ్మకానికి కలదు. గార్డియన్ హాస్పిటల్ ప్రక్కన ములుగురోడ్. సంప్ర : 9030240970

AJW-395873

★ HNK, KLN Reddy Colony లో మంచి రన్నింగ్ కండిషన్‌లో ఉన్న KIDS & TOYS Shop ఫర్నీచర్‌తో సహా KIDS & TOYS షాపు అమ్మబడును. సంప్ర : 8686083830, 9246344886

AJW-395679

★ Hanamkonda Prime Location లో మంచి రన్నింగ్ కండిషన్‌లో గల మెడికల్ షాపు అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సంప్ర : 8978909631

AJW- 395968

HOUSE/PLOT/ LAND FOR SALE

★ వరంగల్ శ్రీ దుర్గేశ్వరస్వామి, గుడి వీధి నందు Ground Floor 3 షట్టర్స్ & 1st Floor 1 BHK & 2 BHK & 2nd Floor 2 BHK Lift సౌకర్యం కలదు అమ్మబడును. సంప్ర : 9396533159

AJW-405003

★ ఖాజీపేట్ ప్రశాంత్‌నగర్‌లో (NIT) దగ్గర 170 గజాల స్థలము అమ్మకమునకు కలదు. LRS కూడ కలదు. సంప్ర: 9701829956, 9346359694

AJW-395698

★ సమత వెంచర్స్ భీమారంలో 200 ఫీట్ల NH2 రింగ్ రోడ్‌లో 1000 గజముల ప్లాటు రోడ్ ఫేసింగ్ గలది అమ్మబడును. పక్కా రిజిస్ట్రేషన్ కలదు. సంప్ర: 9399913107, 8686904586

AJW-5945

★ సమత వెంచర్స్ వరంగల్ లక్ష్మీ టౌన్‌షిప్ దేశాయిపేట నుండి పైడిపల్లి మెయిన్‌రోడ్‌కు 1000, 1000 గజాల ప్లాట్లు అమ్మబడును. సంప్ర: 9399913107, 8686904586

AJW-5945

★ వరంగల్ , దయానంద కాలనీలో 100 గజాల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి : 8466077855, 9390527855

AJW- 395911

★ హన్మకొండ REC-NIT దగ్గర PF ఆఫీసు ఎదురుగా క్లియర్ టైటిల్ గల 210 చ॥గ E/P ప్లాటు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు. సంప్ర : 9849406780, 9908865181

AJW-395972

★ HNK, 100 Ft రోడ్ (తులసి బార్ దగ్గర) Two Sides 30 Ft Road, LRS, Clear Title, 50 X 45, 245 yards square Corner ప్లాట్ అమ్మబడును. సంప్ర : 9700459171

AJW-395970

★ హన్మకొండ, సుబేదారి MPDO ఆఫీస్ ప్రక్కన వీరభద్ర రెసిడెన్సీలో పెంట్ హౌస్ అమ్మబడును. సంప్ర : 8332907539

AJW- 405006

FINANCE



బాలాజి ఫైనాన్స్

★ గోల్డ్ లోన్స్, పర్సనల్ లోన్స్, మార్టిగేడ్ లోన్స్, హౌజింగ్ లోన్స్, బిజినెస్ లోన్స్, IT రిటర్న్స్, పాన్‌కార్డ్ చేయబడును. బాలాజి ఫైనాన్స్, వరంగల్. సెల్ : 9603070798, 8522825358

AJW-395842

శంకర్ ఫైనాన్స్

★ I.T రిటర్న్‌లు అవసరం లేదు. పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్లు, మార్టిగేజ్, హోం లోన్స్ ఇప్పించబడును. I.T లు Pancard చేయించబడును. సంప్ర: 9676989412, 7386124074

AJW-395845

హోంలోన్స్

★ హోంలోన్స్, ఇల్లు కట్టుకోవడానికి, కొనడానికి, మరియు మార్టిగేజ్ లోన్స్, మాడిఫైలోన్స్, మునిసిపల్ పరిమిషన్, IT రిటర్న్స్, సిబిల్‌స్కోర్ లేకున్న లోన్ ఇవ్వబడును. Cont: 7794824269, 9908716009

AJW-395964

గోల్డ్ ఫైనాన్స్

★ బంగారం బ్యాంకులలో గాని ఏ ఇతర ఫైనాన్స్ సంస్థలలో గాని తాకట్టు లోనికి విడిపించి మేమె కొనబడును. సంప్రదించండి సెల్: 9550026206

AJW-395848

హోం & మార్టిగేజ్ లోన్స్

★ గ్రేటర్ వరంగల్ పరిదిలో మార్టిగేజ్ లోన్స్, (హౌస్ మార్టిగేజ్ & ఓపెన్ ప్లాట్ మార్టిగేజ్) లోన్స్ ఇల్లు కట్టు కొనుటకు, కొనుటకు మరియు బ్యాలన్స్ టేక్ ఓవర్‌లోన్స్ మొ॥ అన్ని రకాల హోం & మార్టిగేజ్ లోన్స్ ఇప్పించబడును. సంప్ర: 9848541124

AJW-395951

EDUCATION / JOBS



TUTIONS

★ For Diploma B.Tech, Degree & Inter Students 100% Job Garantee Course. Spl Classes Maths Students, Kaleshwari Institute, Beside Vartha (Office), MG Road, Wgl. Cont : 9032857572, 8186050481

AJW-2783

కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ

★ కేవలము 2 1/2 నెలల్లోనే ఇంటర్ / డిగ్రీ, బి.టెక్, ఎమ్ టెక్, MBA, M.Phil, P.hd పూర్తి Eligible for Govt & Private Jobs C/o DSR కాలేజి. HNK Cell: 9346634381

AJW-10921

స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పబడును

★ 8సం॥ల నుండి 80సం॥ స్త్రీ/పు లకు తెలుగు మీడియం చదివిన వారికి స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ ఇవ్వబడును. హస్టల్ కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్, సుబేదారి. హన్మకొండ. సంప్ర: 7981604859

AJW-10922

కంప్యూటర్ శిక్షణతో జాబ్ గ్యారంటీ

★ ఒక నెలలోనే DTP శిక్షణ ఇచ్చిజాబ్ ఇవ్వబడును. CCA, DCA, PGDCA, Video & Audio & Editing కలదు. హంసలేఖ ఆర్ట్స్ క్రియేషన్స్ Opp: DIG బంగ్లా సుబేదారి HNK. Cell: 7981604859

AJW-10924

ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్

★ హన్మకొండలోని ప్రముఖ లిడియా ఫ్యాషన్ బోటిక్‌నందు మహిళల కొరకు ఫ్యాషన్ డిజైనింగ్ క్లాసెస్ నిర్వహించబడుచున్నవి. కోర్సు వివరాల కొరకు సంప్ర : 9390112228


AJW-395974

హోం ట్యూషన్స్

★ హోం ట్యూషన్స్ For Maths Inter Mediate 1A, 1B, 2A, 2B and Teach Primary School All Subjects, Hanamkonda. Cont : 9505264356

AJW-395967

తలంబ్రాలు



జ్యోతి మ్యారేజ్ బ్యూరో

★ రెడ్డి, కాపు, పద్మశాలి, పెఱుక, SC, హిందూ, క్రిస్టియన్ & అన్ని కులాల మొదటి మరియు రెండవ సంబంధములు వెంటనే చూడబడును. అడ్రస్ : కాజీపేట, email : vijayamarriage@gmail.com. Cont : 9704899451, 8523883182

AJW-395681

ఆరోగ్య జ్యోతి



పైల్స్ & ఫిస్టులా

★ పైల్స్ & ఫిస్టులా, ఫిషర్ 99.9% సక్సెస్ For Ladies (ఆపరేషన్ లేకుండా) No Hospitalisation & No Complications సంప్ర : డా.జి.హేమలత, సెల్ : 9491819416, 9440428208

AJW-5942

SEXOLOGIST

★ అన్ని రకాల సెక్స్ సమస్యలు మరియు చర్మ వ్యాధులకు సంప్ర॥ డా॥ ఎల్. కృపాదానం, MD, DVL, DA, FCSEPI, FACS (USA), S.R. కాలేజ్ ప్రక్కన, కాకాజీ కాలనీ, హన్మకొండ. సెల్ : 9394337099

AJW-5944

శ్రీరాజరాజేశ్వర హోమియో క్లీనిక్

★ ఎంతటి అసాధ్య వ్యాదులకైనను హోమియో చికిత్సకై సంప్ర: 28 సం॥ల Exp.Dr సి.హెచ్. జితేందర్ BHMS శ్రీరాజరాజేశ్వర హోమియో క్లినిక్, Opp: న్యూ బస్టాండ్ హన్మకొండ, సెల్: 9849117394

AJW-395668

ఉచిత హోమియో కన్సల్టేషన్స్

★ సోమవారము, శనివారము మాత్రమే కీళ్ళ నొప్పులు, థైరాయిడ్, బి.పి, షుగర్, స్త్రీల సమస్యలు దీర్ఘ కాలిక సమస్యలకు సంప్రదించండి డా॥ S. సునీత, HNK మరియు WGL. Cont : 9502560802, 9908431655

AJW-3598

SEX SPECIALIST

★ ఆపరేషన్ లేకుండా వరిబీజం, అర్షమొలలు, అంగస్థంభన, శీఘ్రస్కలనం, అన్ని రకాల సెక్స్ వ్యాధలకు చికిత్స చేయబడును. అమియా క్లినిక్ డా॥ ఎకె. సర్కార్ B.A.M.S, Opp : వివేకానంద జూ॥ కాలేజి కాశిబుగ్గ, వరంగల్. సెల్ : 9032546528

AJW-3591

'గర్భస్రావ ఘటనలో దోషులను శిక్షించాలి'

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో ఓ మహిళ గర్భస్రావానికి పాల్పడిన వైద్యులు, లింగ నిర్ధారణ చేసిన స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు, ఇందుకు బాధ్యులైన మహిళ బంధువులపై కఠిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమైఖ్య(ఐద్వా) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల సుగుణ, ఇర్రి అహల్య డిమాండ్ చేశారు. యాదాద్రి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రానికి చెందిన శ్రీలక్ష్మి గర్భంలో ఆడపిల్ల ఉందని తెలుసుకొని ఆమె బంధువులు బలవంతంగా అబార్షన్ చేయించారని, ఇందుకు జనగామలోని ప్రైవేటు ఆస్పత్రి వైద్యులు సహకరించారని, వీరందిరిని కఠినంగా శిక్షించాలని కోరారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి ఆత్మహత్య

జనగామ టౌన్: జనగామ మండలం శామీర్‌పేట గ్రామంలో ఓ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన బనుక రాజు-రాజయ్య దంపతులకు ఇద్దరు కూతుర్లు, కుమారుడు బనుక మధు(17) ఉన్నారు. కొంత కాలంగా తండ్రి రాజు కుటుంబానికి దూరంగా ఉంటున్నాడు. రాజమ్మ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది. మధు పట్టణంలోని ఓ ప్రైవేటు ఒకేషనల్ కళాశాలలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు. ఈ క్రమంలో ఏం జరిగిందో తెలియదు కాని శనివారం ఇంట్లో ఎవరులేని సమయంలో మధు దూలానికి ఉరి వేసుకున్నాడు. కాగా, ఈ ఘటనపై గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇతర విద్యార్థుల వేధింపులతోనే బలవన్మరణానికి పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు ప్రారంభించారు.



మధు (ఫైల్)

కోతుల దాడిలో మహిళకు గాయాలు

దేవరుప్పుల: మండలంలోని కోలుకొండలో మహిళపై శనివారం కోతులు దాడి చేసి గాయపరిచాయి. లింగాలఘణపురం మండలం చీటూరుకు చెందిన భోనగిరి లక్ష్మీ తన తల్లిగారిల్లైన కోలుకొండకు వెళ్లి తిరిగి వస్తుండగా కోతులు దాడి చేయడంతో స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే జనగామ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సులలో చేరే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డీఎస్ వెంకన్న తెలిపారు. కళాశాలలో బీఏ, బీకాం(కంప్యూటర్), బీఎస్సీ(బీజెడ్‌సీ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని, గిరిజన బాలికలతో పాటు గిరిజనేతల విద్యార్థినిలు ఈ నెల 25వ తేదీలోగా ప్రసాద్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో దరఖాస్తులు అందించాలన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొన్న కారు

● పలువురికి తీవ్రగాయాలు

చిలుపూర్ : మండలంలోని చిన్నపెండ్యాల సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. శనివారం హన్మకొండ నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న హన్మకొండకు చెందిన కందల సుధాకర్ - రవళి దంపతులతో పాటు డ్రైవర్, మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులను 108 సహాయంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఎస్సై కరుణాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పీడీఎస్ బియ్యం స్వాధీనం

పాలకుర్తి : మండలంలో కేంద్రంలో అక్రమంగా నిలువ చేసిన 35 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని శనివారం పట్టుకున్నట్లు జనగామ ఏఎస్‌వో రోజారాణి తెలిపారు. పాలకుర్తికి చెందిన అక్కినపల్లి ప్రవీణ్ ఒక ఇంట్లో నిలువ ఉంచారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె వెంట కొడకండ్ల డీటీ హరిప్రసాద్, స్టేషన్‌ఘన్‌పూర్ డీటీ సమ్మక్క, వీఆర్వో యాకయ్య తదితరులు ఉన్నారు.

స్వయం ఉపాధి వైపు

పోచన్నపేట మహిళలు

బచ్చన్నపేట: స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చనే ఆలోచనతో ముందుకుసాగుతున్నారు పోచన్నపేట మహిళలు. గ్రామానికి చెందిన మూడు మహిళా గ్రూపులకు చెందిన సభ్యులు శనివారం పేపర్ ప్లేట్‌ల తయారికి శ్రీకారం చుట్టారు. జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కార్యక్రమంలో భాగంగా మూడు గ్రూపులకు చెందిన 10 మంది సభ్యులు కలిసి ఈ మార్గం ఎంచుకున్నారు. రూ. 1.20 లక్షలతో మిషన్‌ను కొనుగోలు చేసి రోజుకు ఒక్కొక్కరికి రూ. 300 తగ్గకుండా ఆదాయం లభించేలా తాము ప్రణాళిక రూపొందించుకున్నట్టు తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్లేట్‌ల కన్నా నాణ్యత కలిగి ఉండి, తక్కువ ధరకు విక్రయిస్తామన్నారు. సమష్టిగా పని చేసి ఇందులో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీఎం నరేందర్, సర్పంచ్ కంసాని మమత మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ గూడ సుజాత సిద్దారెడ్డి, వెరిపికేషన్ కోఆర్డినేటర్ ఖాజా, లావణ్య, లలిత, ఉపేంద్ర, ప్రేమలత, బాలమణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పోచన్నపేటలో పశువుల చోరీ

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట గ్రామంలో నలుగురు రైతులకు చెందిన ఎనిమిది కాడెద్దులను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. గ్రామానికి చెందిన గుర్రాల రవీందర్‌రెడ్డి, నర్సింగ నర్సయ్య, ఆరె శ్రీనివాస్, గుండని సిద్దులుకు చెందిన నాలుగు జతల కాడెద్దులను రోజు వారి మాదిరిగా వ్యవసాయ బావి వద్ద కట్టేసి వచ్చారు. శనివారం తెల్లవారుజామున వెళ్లి చూసే సరికి అవి లేకపోవడంతో బోరున విలపించారు. బాధితుల ఫిర్యాదుమేరకు ఎస్సై భరత్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడి నేత్రాలు సేకరణ

జనగామ కల్చరల్: పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త నాగబండి పుల్లయ్య(78) శనివారం మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులు మృతుడి నేత్రాలను దానం చేశారు. ఈ మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ, ఆర్య వైశ్య సంఘం, ఆవోపా, వాసవిక్లబ్ గ్రేటర్ జనగామ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి సికిందరాబాద్ ఎల్వీ .ప్రసాద్ కంటి ఆస్పత్రికి పంపించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ఆఫ్ జనగామ అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్, కార్యదర్శి టి.వెంకటనారాయణ, కోశాధికారి కృష్ణజీవన్ బజాజ్, వెంకన్న, ప్రకాశ్, రాజయ్య, సురేశ్‌కుమార్, సత్తయ్య, చందా హనుమంతరావు, నేతి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ..

ఎల్ఆర్ఎస్‌తో మునిసిపాలిటీకి రూ.4.20 కోట్ల ఆదాయం



రంగు వీరస్వామి,
జిల్లా టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్

ప్ర: ఎల్ఆర్ఎస్ స్కీం అమలు ఎలా జరుగుతుంది?

జ: మునిసిపాలిటీలో ఎల్ఆర్ఎస్‌కు 1743 దరఖాస్తులు రాగా 855 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చాం. దాంతో రూ. 4.20 కోట్ల ఆదాయం వచ్చింది.

ప్ర: నాలా కన్వర్షన్ ఫీజులు వసూలు చేస్తున్నారా?

జ: మునిసిపల్ పరిధిలో వ్యవసాయ భూములు, వ్యవసాయేతర పనులకు ఉపయోగిస్తే లేఔట్ చేసి నాలా కన్వర్షన్ ఫీజులు వసూలుచేస్తాం.

ప్ర: అక్రమ లేఔట్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: మునిసిపల్‌లో అక్రమ లేఔట్లపై కఠిన చర్యలు చేపడాతాం. మునిసిపల్ పరిధిలో 19 లేఔట్లు గుర్తించి క్రమబద్ధీకరణ కోసం నోటీసులు జారీ చేశాం. మునిసిపల్ పరిధిలో అక్రమవెంచర్లు ఉంటే చర్యలు తీసుకుంటాం.

- జనగామ టౌన్

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



కలెక్టర్ శ్రీదేవసేనకు వినతిపత్రం అందిస్తున్న బీజేపీ నాయకులు

జనగామ టౌన్: తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర విమోచనదినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీఎల్ఎన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జనగామ కలెక్టరేట్‌కు శనివారం బేటీ బచావో- బేటీ పడావో చైర్మన్ విజయలక్ష్మీ, పార్టీ నాయకులతో కలిసి ర్యాలీగా తరలివెళ్లి విమోచనదినం అధికారికంగా నిర్వహించాలని కలెక్టర్‌కు మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా కేవీఎల్ఎన్‌రెడ్డి, విజయలక్ష్మీ మాట్లాడుతూ కర్ణాటక, మహారాష్ట్రల్లో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహిస్తున్నా తెలంగాణ సీఎం కేసీఆర్ ఎంఐఎం పార్టీకి భయపడి విమోచనదినంపై మాట తప్పారన్నారు. తెలంగాణ ఉద్యమంపై సీఎంకు చిత్తశుద్ధి ఉంటే విమోచన దినం అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో విమోచన దినం జిల్లా కమిటీ చైర్మన్ విద్యాసాగర్‌రెడ్డి, నాయకులు ఊడుగుల రమేష్, అరవింద్, మహేందర్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, ఆకుల క్రాంతి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిచాలనీ బీజేపీ మండలాధ్యక్షుడు తలకొక్కుల రవి కోరారు. మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నైజాం నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ విముక్తి కల్పించిన సెప్టెంబర్ 17ను విమోచనదినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. స్వరాష్ట్రంలో తెలంగాణ ప్రభుత్వం ఎంఐఎం చెప్పుచేతుల్లో మెదులుతుందని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బండ ప్రసాద్, ఎడెల్లి రాంనర్సింహరెడ్డి, రాంబ్రహ్మాచారి, సందీప్ తదితరులున్నారు.

మధుర జ్ఞాపకాలు ఫొటోలే

● సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానించిన లయన్స్‌క్లబ్

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: ప్రతీ మనిషి జీవితంలో సాధించిన విజయాలు, జీవిత ఘట్టాలు, మనోహర, మనోరంజక దృశ్యాలు మరపు రాని మధుర స్మృతులను శాశ్వతంగా నిలిపేవి ఫొటోలేనని లయన్స్ క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ కేసీ జాన్‌బన్నీ అన్నారు. శనివారం సాయంత్రం ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో సెయింట్ థామస్ హైస్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫొటో ప్రదర్శనను ప్రారంభించిన అనంతరం సీనియర్ ఫొటోగ్రాఫర్లు ఆమంచ ఓంప్రకాష్, ఎం. కిషోర్, యు.రాజు, ఎం.ప్రకాష్, శివరాజులను సన్మానించారు. ఈ సందర్భంగా జాన్‌బన్నీ మాట్లాడారు. ఫొటోగ్రఫీ వృత్తిలో పోటీని తట్టుకుని నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తే రాణించవచ్చన్నారు. సమావేశంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎం.సత్యనారాయణ, బాధ్యులు వెంకటేశం, సంపత్, ఖాజా, హరికిషన్‌రెడ్డి, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి'

నర్మెట: విద్యార్థులు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ ఎస్సై సుధీర్‌కుమార్ సూచించారు. శనివారం మండలకేంద్రంలోని ప్ర భుత్వ మోడల్‌స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మత్తు, మాదక ద్రవ్యాలనిరోధంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో యువత ఎక్కువగా మత్తుకు అలవాటు పడి బంగారుభవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. చెడు అలవాట్లను మానుకోవాలన్నారు. కార్యక్రమంలో సివిల్ ఎస్సై పవన్, సిబ్బంది, ఉపాధ్యాయులు సదానందం, శ్రీశైలం, శరత్ తదితరులు పాల్గొన్నారు.

'తీజ్ పండుగ పవిత్రమైనది'

నర్మెట: గిరిజనుల పండుగల్లో తీజ్ పవిత్రమైన పండుగ అని ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. మండలకేంద్రంలో బంజారసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తీజ్ ఉత్సవాల్లో భాగంగా మూడోరోజు ఎస్సై వీరభద్రరావు పాల్గొని గోధుమ బుట్టలకు పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు నిర్వహించే తీజ్ పండుగ అత్యంత భక్తి శ్రద్ధలతో కూడుకున్నదన్నారు. తీజ్ పండుగ ఆచారాలను, సాంప్రదాయాలను యువతులు ఆచరించే పద్ధతులను అడిగితెలుసుకున్నారు. కార్యక్రమంలో బంజార సంఘం మండల అధ్యక్షుడు కాశిరాంనాయక్, బీజేపీ జిల్లా కార్యదర్శి వంగరవి, నవీన్‌నాయక్, కృష్ణనాయక్, రఘురాం తదితరులున్నారు.

త్రీఆర్స్ అమలుపై పలు పాఠశాలల్లో పరిశీలన

దేవరుప్పుల: త్రీఆర్స్ అమలుపై శనివారం జిల్లా మానిటరింగ్ బృందం పరిశీలన జరిపింది. ఈసందర్భంగా మండలంలోని కామారెడ్డిగూడెం జడ్పీఎస్ఎస్, పీఎస్, సీతారాంపురం యూపీఎస్, ధర్మాపురం ఉన్నత పాఠశాలలను బృందం ప్రతినిధి నీలం రెడ్డి సందర్శించారు. ఈపరిశీలనలో భాగంగా చదవడం, రాయడం, చతుర్విధ ప్రక్రియ, విద్యార్థుల సామార్థ్యాన్ని ఆయన పరీక్షించారు. విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్స్ శేషుకుమార్, రామయ్య, కేదారి, ఎంఈవో రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె ప్రారంభం

దేవరుప్పుల: తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని దేవరుప్పుల మండలకేంద్రంలో తపాలా ఉద్యోగులు శనివారం సమ్మె నిర్వహించారు. ఈసందర్భంగా తపాలా ఉద్యోగుల సంఘం ప్రతినిధి ఉప్పలయ్య మాట్లాడుతూ జీడీఎస్ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టును అమలు చేయాలన్నారు. జీడీఎస్‌లకు 8గంటలు పనికల్పించి సివిల్ సర్వెంట్ హోదా కల్పించాలన్నారు. కార్యక్రమంలో బి. సునీల్, బాపూజీ, ఐలయ్య, శ్రీనివాస్, మోహన్, యాదయ్య, సోమయ్య తదితరులున్నారు.

'హరితహారం టార్గెట్ పూర్తి చేయాలి'



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్‌డీవో జయచంద్రారెడ్డి

బచ్చన్నపేట: మండలంలోని గ్రామాల్లో హరితహారంలో భాగంగా మొక్కలు నాటేందుకు ఇచ్చిన టార్గెట్‌ను పూర్తిచేయాలని డీఆర్‌డీవో మేకల జయచంద్రారెడ్డి అన్నారు. శనివారం స్త్రీశక్తి, ఉపాధిహామీ భవన్‌లో జరిగిన ఫీల్డ్‌అసిస్టెంట్ల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామానికి 40 వేల మొక్కలు నాటాలని టార్గెట్‌గా నిర్ణయించామన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటే కార్యక్రమంను ఉధృతం చేయాలన్నారు. గ్రామాల్లోని ఉపాధి కూలీలు సైతం ఇందుకు సహకరించాలన్నారు. సమావేశంలో ఏపీడీ సంపత్‌రావు, ఎంపీడీవో అనిత, ఏపీఎం కిశోర్‌కుమార్, ఈజీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ మండల కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి: కులవివక్ష పోరాటసమితి మండలకమిటీని శనివారం మండలకేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘంమండల గౌరవఅధ్యక్షుడు కడారి అయిలయ్య, జిల్లాకార్యదర్శి బొట్ల శేఖర్ పాల్గొనగా కేవీపీఎస్ మండల అధ్యక్షుడిగా ఖిలాషాపురానికి చెందిన గొలనుకొండ చక్రపాణి, ప్రధానకార్యదర్శిగా కడారిభాస్కర్ ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షుడిగా శాగ సాంబరాజు, కొలిపాక వెంకటస్వామి, సహాయ కార్యదర్శిగా బంద రవీందర్, కమిటీ సభ్యులుగా పానుగంటి ఎల్లస్వామి, సుద్దాల సుధాకర్, ఇల్లందుల యాదగిరి, కడారి అంజయ్య ఎన్నికయ్యారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

జనగామ టౌన్: జనగామ మండలం వడ్లకొండ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మృతుడి కుటుంబానికి జేఏసీ నేతల చొరవతో పరిహారం అందింది. జనగామ- వడ్లకొండ రూట్‌లో రోడ్డుకు అడ్డంగా మిషన్ భగీరథ పనుల్లో భాగంగా కాలువ తవ్విన కాంట్రాక్టర్ రోడ్డుపై ఎటువంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. దీంతో బైక్‌పై వస్తున్న జనగామకు చెందిన ఉపేంద్రచారి రోడ్డుపై ఉన్న మట్టిదిబ్బను ఢీకొని తీవ్రగాయాలతో మృతిచెందాడు.ఈ సంఘటనలో మరో వ్యక్తి కూడా గాయపడ్డాడు. జిల్లా సాధన జేఏసీ చైర్మన్ ఆరుట్ల దశమంత్‌రెడ్డి, నాయకులు ఆకుల వేణుగోపాల్‌రావు మృతుడి బంధువులతో కలిసి శనివారం కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఆర్థిక సహాయం అందించాలని కోరారు. దీంతో కాంట్రాక్ట్ ఏజెన్సీ ప్రతినిధులు మృతుడి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10వేల నగదు, రూ. 2.50 లక్షల చెక్కును అందించారు.

నేడు స్వర్ణామృతప్రాశన మందు పంపిణీ

జనగామ కల్చరల్: జిల్లాకేంద్రంలోని వికాస తరంగిణి ఆధ్వర్యంలో స్వర్ణామృత ప్రాశన మందును ఉచితంగాపంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని బాణాపురం శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి ఆదేశాలతో శంషాబాద్ ముచ్చింతల్ శ్రీస్వామివారి ఆశ్రమంలో తయారుచేసిన ఈ మందును ఆదివారం ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రంలో ఈ మందు వేసుకోవాలని, ఈ మందు వలన రోగ నిరోధక శక్తి, స్మరణ శక్తి, గ్రహణ శక్తి, జ్ఞాపక శక్తి పెరుగుతుందని, ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మందును పంపిణీ చేస్తారని కార్యక్రమ నిర్వాహకులు కృష్ణమాచార్య సిద్ధాంతి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పజ్జూరి గోపయ్య తెలిపారు.

మాజీ కౌన్సిలర్ ఎల్లయ్య మృతి



ఎల్లయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

జనగామ టౌన్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జనగామ మునిసిపల్ మాజీ కౌన్సిలర్ నమిలె ఎల్లయ్య(65) శనివారం అనారోగ్యంతో మృతిచెందారు. ధర్మకంచ ప్రాంతం నుంచి 1985లో నమిలె ఎల్లయ్య కాంగ్రెస్ కౌన్సిలర్‌గా గెలిచి స్లమ్ ఏరియాగా వున్న ఈ ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండ యాదగిరిరెడ్డి, ఉడుగుల నర్సింహులు మృతదేహానికి నివాళులర్పించారు. టీపీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఫోన్ ద్వారా ఎల్లయ్య కుటుంబసభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ ఇన్‌చార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి, రంగరాజు ప్రవీణ్‌కుమార్, డి.శ్రీనివాస్, ఎమ్డీ.అన్వర్, మేడ శ్రీనివాస్, మజార్ షరీప్, జక్కుల వేణుమాధవ్ తదితరులు నివాళులర్పించారు.

'మొక్కలను పెంచడం అందరి బాధ్యత'

చిలుపూర్: ప్రతీ ఒక్కరు మొక్కలను నాటడం బాధ్యతగా చేపట్టాలని స్టేషన్ ఘన్‌పూర్ సీఐ రావుల నరేందర్ సూచించారు. శనివారం హరితహారంకార్యక్రమంలో భాగంగా మండలంలోని వంగాలపల్లి గ్రామంలో సర్పంచ్ భూక్య సుధాకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరై మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరుగుతున్న అడవులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం చేపడుతున్న హరితహారంలో భాగంగా పెద్ద సంఖ్యలో ప్రజలు స్పందించి ఒక్కో వ్యక్తి పది మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై కరుణాకర్, ఉపసర్పంచ్ అరూరి సుధాకర్, వార్డు సభ్యులు ఎల్లయ్య, రంజిత్, చిన్నపెండ్యాల సర్పంచ్ తాళ్ళపల్లి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

స్టేషన్ ఘన్‌పూర్

జనగామ । ఆదివారం 20 ఆగస్టు 2017

'కళాకారుల డైరీ ముద్రణకు వివరాలు అందించాలి'

స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్: తెలంగాణ వరంగల్ జిల్లా కళాకారుల కళాలోకం డైరీ రూపకల్పన కోసం జిల్లాలోని కళాకారులు నిర్ణీత దరఖాస్తులో తమ వివరాలు అందించాలని లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్, స్పందన కళాసంస్థ అధ్యక్షుడు ఎం.ఉపేందర్ తెలిపారు. సుమారు 1000 మంది వివిధరంగాల కళాకారుల వివరాలు ముద్రించనున్నారని తెలిపారు. దీనికోసం అన్ని రకాల కళాకారులు, రచయితలు, ప్రెస్, మీడియా తదితర రంగాలకు చెందిన వారి వివరాలు డైరీలో పొందుపరుస్తారన్నారు. విద్యా, సాంస్కృతిక వికాస వేదిక సేవాసంస్థ, రోజా క్రియేషన్స్ ఆధ్వర్యంలో డైరీ తెస్తున్నార న్నారు. మరిన్ని వివరాలు, దరఖాస్తు ఫారాల కోసం 9966111198 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

ఘనంగా ఫొటోగ్రఫీ డే

జనగామ కల్చరల్: జిల్లాకేంద్రంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. జనగామ చౌరస్తాలో జిల్లా ఫొటోగ్రాఫర్స్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఏసీపీ పద్మనాభరెడ్డి, ఎస్సై సంతోషం రవీందర్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఏసీపీ మాట్లాడుతూ వంద అక్షరాలు తెలిపే భావాన్ని ఒక్క ఫొటో తెలియజేస్తుందన్నారు. కార్యక్రమంలో పలువురు ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

నేడు ఎరుకల ఆత్మగౌరవ మండల సమావేశం

రఘునాథపల్లి : మండలకేంద్రంలోని ఆర్యవైశ్య భవన్‌లో ఈ నెల 20న మండల ఎరుకల ఆత్మగౌరవ సమావేశం జరుగుతుందని సంఘం మండలాధ్యక్షుడు కూరాకుల రాంచంద్రం తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే రాజయ్య, రాష్ట్రఅధ్యక్షుడు కూతాడి రాములు, ప్రధాన కార్యదర్శి లొకినిరాజు, జిల్లా అధ్యక్షుడు దేవరాయ ఎల్లయ్య హాజరవుతారన్నారు. సమావేశానికి ఎరుకుల సంఘం సభ్యులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు.

ఈజీఎస్ ప్రజావేదిక వాయిదా

నర్మెట: ఉపాధిహామీ పనులపై శనివారం మండలపరిషత్ కార్యాలయంలో జరగాల్సిన ప్రజావేదికను వాయిదా వేస్తున్నట్లు ఏపీడీ శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించారు. దాన్ని సోమవారం ఉదయం 10.30 గంటలకు ప్రజావేదికను ప్రారంభిస్తామన్నారు.

యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడిగా భాస్కర్‌రెడ్డి

గుండాల: యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా శనివారం మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన వై.భాస్కర్‌రెడ్డిని ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్ నియమించారు. ఈ సందర్భంగా మండలపార్టీ అధ్యక్షుడు సుధాకర్ శనివారం మండలకేంద్రంలో నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.సోమయ్య, బి.వెంకటేశ్, పి.పూర్ణచందర్, ఏ.శ్రీను, వీరస్వామి పాల్గొన్నారు.

కందకాలతో కష్టాలు తొలగేదెప్పుడు..?

- పైప్‌లైన్ గుంతలను పూడ్చని కాంట్రాక్టర్
- ప్రమాదాలకు నిలయంగా భగీరథ పనులు
- ఇబ్బందులు పడుతున్న జనం



మిషన్ భగీరథ పైపులైన్ కోసం సాగరంలో తవ్విన కందకాలు



తిమ్మంపేటలో..

జఫర్‌గడ్: మిషన్‌భగీరథ పైపులైను నిర్మాణం కోసం జరుగుతున్న తవ్వకాలతో మండలంలోని రోడ్లు పాడై పోతున్నాయి. పైపులైను కోసం తీసిన లోతైన కందకాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మిషన్ భగీరథ తవ్వకాలు మారాయని మండలంలోని ప్రజలు, ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్ల పునర్నిర్మాణంతో రూ. 10 కోట్లు ఖర్చు చేసి నిర్మించిన తారు రోడ్లు మిషన్ భగీరథ పనులతో ధ్వంసం అవుతున్నాయని ఆరోపిస్తున్నారు. మండలంలో ఎక్కడ చూచిన మిషన్ భగీరథ పైపులైను నిర్మాణం కోసం తవ్విన కందకాలు తవ్వి, మట్టిని రోడ్డుపై పోస్తున్నారు. దీంతో మట్టి రోడ్డు వెడల్పున మట్టికుప్పలు, రోడ్డు పక్కన లోతైన కందకాలు పూడ్చకుండా ఉంచడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పైప్‌లైన్ కోసం తీసిన గుంతలను వెంటనే పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

పైపులైన్ కందకాలను పూడ్చాలి: కత్తుల కొమురయ్య, సాగరం



మిషన్ భగీరథ పైపులైన్ కోసం రోడ్డును ఆనుకుని తవ్విన కందకాలను త్వరగా పూడ్చాలి. లేదంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. అందుకు సంబందిత కాంట్రాక్టర్ భాధ్యత వహించాలి. కందకాలు పూడ్చకపోవడంతో మేము చాలా ఇబ్బంది పడుతున్నాం.

కందకాలు తీసి పూడ్చడం మరిచారు: ఎం.యాదగిరి, తిమ్మంపేట



మిషన్ భగీరథ పైపులైను నిర్మాణం కోసం రోడ్డు ఆనుకుని ఇష్టారాజ్యాంగ తవ్వకాలు జరిపి వాటిని పూడ్చకుండా నిర్లక్ష్యంగా వదిలేస్తున్నారు. రాత్రివేళ ఏ ప్రమాదం జరుగుతుందోనని భయంగా ఉంది. పైపులెన్ గుంతలను వెంటనే పూడ్చాలి.

బాలికలకు ఆత్మరక్షణ నైపుణ్యం అవసరం : సీఐ

స్టేషన్‌ఘన్‌పూర్: బాలికలకు ఆత్మరక్షణ నైపుణ్యాలు అవసరమని సీఐ ఆర్.నరేందర్ సూచించారు. మండలం నమిలిగొండ శివారులో కస్తూర్బాగాంధీ ఆశ్రమ పాఠశాల బాలికలకు శనివారం కేఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఆత్మసంరక్షణపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ స్వశక్తి బృందం సభ్యులు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకుని స్వతహాగా రక్షణ పొందేందుకు కొన్ని మెళుకువలు అవసరమన్నారు. ఇందుకు వరంగల్ సీపీ ఆదేశాల మేరకు స్వశక్తి సభ్యులు ఇస్తున్న శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్వశక్తి బృందం సభ్యులు కల్పన, సుమలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



బాలికలకు శిక్షణ ఇస్తున్న స్వశక్తి సభ్యులు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించే పోలీస్ కప్ క్రికెట్ టోర్నీని సీఐ ఆర్.నరేందర్ ప్రారంభించారు.విద్యాజ్యోతి డిగ్రీ మరియు పీజీ కళాశాల మైదానంలో టోర్నీని ప్రారంభించారు. కార్యక్రమంలో చిలుపూర్‌ఎస్సై ఎం.కరుణాకర్ తదితరులున్నారు.

'23న లెఫ్ట్ ఓవర్ సీట్ల భర్తీ'

స్టేషన్‌ఘన్‌పూర్: మండల కేంద్రం నమిలిగొండ శివారు మోడల్ స్కూల్, కళాశాలలో లెఫ్ట్ ఓవర్ (మిగిలిన) సీట్లను ఈ నెల 23న భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ ప్రథమ సంవత్సరం, 7, 9, 10వ తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. గతంలో ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకుని ప్రవేశపరీక్ష రాసిన విద్యార్థులు 23లోగా మోడల్‌స్కూల్/కళాశాలప్రిన్సిపాల్‌ను సంప్రదించాలని తెలిపారు.

గణేశ్ నవరాత్రోత్సవాల నిర్వహణపై అవగాహన

లింగాలగణపురం: మండలంలో గణేశ్ నవరాత్రోత్సవాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని ఏఎస్సై రవీందర్ సూచించారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో నవరాత్రోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులకు ఏఎస్సై రవీందర్ అవగాహన కల్పించారు. ఐదడుగులకు మించి విగ్రహం ఏర్పాటు చేయకూడదని, అదేవిధంగా ఇతర మతాలకు చెందిన ఆలయాలు, ప్రార్థనామందిరాల వద్ద మండపాలను ఏర్పాటు చేయొద్దని సూచించారు. వినాయక మండపాలు నిర్వాహకులు పోలీసుల అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు.

'దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి'

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తుల స్వీకరణ గడువును పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంద శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ గతేడాది ఎస్సీ కార్పోరేషన్ మంజూరు చేసిన రుణాలను బ్యాంకర్ల నేటికీ ఇవ్వలేదన్నారు. డిపాజిట్ల పేరుతో లబ్ధిదారులను బ్యాంకర్లు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ కార్పోరేషన్ రుణాల కోసం దరఖాస్తుల స్వీకరణను ఈ నెల 30 వరకు పొడిగించాలని కోరారు. ఆయన వెంట మొగిళి, ఏలియా, ఆశీర్వాదం, దైద బాషా తదితరులున్నారు.

కొనసాగుతున్న మీజిల్స్, రుబెల్లా వ్యాక్సినేషన్

పాలకుర్తి: మండలకేంద్రంలోని సుధాటెక్నో స్కూల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మీజిల్, రుబెల్లా వ్యాక్సిన్ శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆ క్లబ్ అధ్యక్షుడు నంగునూరి రవీందర్ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 ఏళ్ల వరకు ఉన్న బాలబాలికలకు వ్యాక్సిన్ తప్పకుండా వేయించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ లింగమూర్తి, చారగొండ్ల ప్రసాద్, రాపాక విజయ్ తదితరులున్నారు.

కొడకండ్ల: మండలకేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల విద్యార్థులకు, కస్తూర్బా పాఠశాల విద్యార్థినులకు మీజిల్స్. రుబెల్లా వ్యాక్సినేషన్ చేసినట్లు మండల వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్ తెలిపారు. ఈ వ్యాక్సినేషన్‌ను కేజీబీవీ స్పెషలాఫీసర్ రాపోలు సుస్మిత, టీఎస్ఆర్ఎస్ ప్రిన్సిపాల్ దయాకర్‌రెడ్డి ఆయాపాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిరాథోడ్ మాట్లాడారు. కార్యక్రమంలో సీహెచ్‌వో దయాకర్, రాజేందర్, పిహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వధువుకు పుస్తె, మట్టెలు అందించిన ముక్కెర తిరుపతిరెడ్డి

నర్మెట: మండలంలోని హన్మంతాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన రాయరపు లక్ష్మి-ఎల్లయ్య కూతురు వివాహం శనివారం జరుగగా ప్రముఖ సంఘ సేవకుడు ముక్కెర తిరుపతిరెడ్డి పుస్తెమట్టెలు, 50 కిలోల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు నర్సయ్య, కృష్ణమూర్తి తదితరులున్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

గుండాల: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని ప్రాథమికపాఠశాలలో మండలఫొటోగ్రాఫర్లు విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎస్సై పురేందర్‌భట్, సీనియర్ ఫొటోగ్రాఫర్ కె. శ్రీనివాస్‌శర్మకు సన్మానం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు ఎ.స్వామి, కార్యదర్శి కె.భాస్కర్, ఉపాధ్యక్షుడు సమ్మద్‌పాషా, ఇర్ఫాన్, వెంకటేశ్, బాల్‌రాజు, నర్సింహా,యాదగిరి, మహేశ్, రమేశ్, స్వామి, రాజమల్లు తదితరులున్నారు.

'దూరవిద్య డిగ్రీ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం'

స్టేషన్‌ఘన్‌పూర్: స్టేషన్‌ఘన్‌పూర్ గోలి రామలింగం స్మారక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న కేయూ దూరవిద్యాకేంద్రంలో డిగ్రీలో ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కోదండపాణి తెలిపారు. బీఏ(ఈపీపీ, ఎస్‌పీపీ), బీకాం(జనరల్, కంప్యూటర్) కోర్సుల్లో ప్రవేశానికి పరీక్ష ఉంటుందన్నారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఈనెల 25 చివరి తేదీన అన్నారు. ప్రవేశపరీక్ష సెప్టెంబర్ 10న నిర్వహిస్తారన్నారు. వివరాలకు 8247678788, 8341667955నంబర్లలో సంప్రదించాలన్నారు.

వైద్యశిబిరాన్ని వినియోగించుకోవాలి

జఫర్‌గడ్: బాలవికాస, ఉమామహేశ్వర ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని జఫర్‌గడ్2 ఎంపీటీసీ మంచాల భారతమ్మ తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన వైద్యశిబిరాన్ని ఆమె ప్రారంభించారు. బాలవికాస స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో వైద్యులు నాగ్,సోమయ్య తదితరులున్నారు.

నేడే ఎన్ఐవోఎస్ పరీక్షలు

స్టేషన్‌ఘన్‌పూర్: జాతీయ సార్వత్రిక విద్యాపీఠం (ఎన్‌ఐవోఎస్) ఆధ్వర్యంలో సాక్షర భారత్ వయోజన అభ్యాసకులకు ఆదివారం వార్షిక పరీక్షలు నిర్వహించనున్నట్లు మండల కో-ఆర్డినేటర్ టి.వి. రాజేశ్వర్ తెలిపారు. శనివారం ఇక్కడ మాట్లాడుతూ ఉమ్మడి స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలో 170 మంది అభ్యాసకులు ఈ పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లేదా మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వహిస్తాన్నారు. ఈ పరీక్షలు గ్రామ పంచాయతీల్లో లేదా సాక్షరభారత్ అభ్యసన కేంద్రాల్లో నిర్వహింస్తారన్నారు.

'సెప్టెంబర్ 5న బియ్యం వేలం'

కొడకండ్ల: మండలంలో పౌరసరఫరాల అధికారులు వివిధ సందర్భాల్లో జప్తు చేసిన పీడీఎస్ బియ్యాన్ని సెప్టెంబర్ 5న బహిరంగ వేలం వేయనున్నట్లు తహసీల్దార్ ఎంఏ హమీద్ తెలిపారు. మండలకేంద్రంలో శనివారం ఆయన మాట్లాడుతూ బహిరంగ వేలంలో పాల్గొనడానికి ఆసక్తి ఉండి ఎఫ్‌జీఎల్ లైసెన్స్ ఉన్న వ్యాపారులు సెప్టెంబర్ 5న ఉదయం 11.30గంటలకు మండలకేంద్రంలోని ఎంఎల్ఎస్ పాయింట్‌కు రావాలని తెలిపారు. మిగతా వివరాలకు కొడకండ్ల తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

గౌడ ఐక్యసాధన సమితి మండలాధ్యక్షుడిగా వీరస్వామి



లింగాలఘణపురం: మండలగౌడ ఐక్యసాధన సమితి మండల అధ్యక్షుడిగా వడ్డిచర్ల గ్రామానికి చెందిన తాళ్లపెల్లి వీరస్వామిగౌడ్‌ను నియమిస్తూ నియోజకవర్గ అధ్యక్షుడు బూడిది నర్సయ్యగౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా మండల సమితి యువజన అధ్యక్షుడిగా బూడిది బాలకృష్ణగౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా వీరస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండలస్థాయి బాధ్యతలను అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

టూరిజం హబ్‌గా జనగామ

కోటలను కలుపుతూ ఫోర్ట్ సర్క్యూట్

రూ. 40 కోట్లతో అభివృద్ధి పనులు

2025 నాటికి టూరిజం స్పాట్‌గా తెలంగాణ

టూరిజం అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు

రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి బుర్రా వెంకటేశం



జనగామ కల్చరల్: తెలంగాణ ప్రాంతం చారిత్రక, వారసత్వ సంపదకు, ప్రాచీన కట్టడాలు, రాజకోటలకు నిలయమని, ఇక్కడి పండుగలు దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే విభిన్నంగా ఉంటాయని టూరిజం, కల్చరల్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం తెలిపారు. రాజస్థాన్ తరహాలో రూ.60 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ ఈ రాష్ట్ర గడీలు, రాజ కోటలకు పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆధ్యాత్మిక కేంద్రాలు ఎక్కువగా అభివృద్ధి చెందినందున జనగామ ప్రాంతాన్ని కల్చరల్ హబ్‌గా మార్చే యోచన ఉందన్నారు. ఈ క్రమంలోనే పెంబర్తి, పాలకుర్తి, జఫర్‌గడ్, ఖిలాషాపూర్ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.40 కోట్ల రూపాయలు కేటాయించిందన్నారు. వీటితో ఇక్కడి పుణ్యక్షేత్రాలు, చారిత్రక ప్రదేశాలను అభివృద్ధి చేస్తే దేశవ్యాప్తంగా ప్రాచుర్యం లభించి పర్యాటకుల దృష్టిని ఆకర్షిస్తుందని, తద్వారా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా పెంబర్తిలో హస్త కళల అభివృద్ధికి రూ.5 కోట్లు, పాలకుర్తికి రూ.10 కోట్లు, వల్మిడికి రూ.5 కోట్లు, బొమ్మెరకు రూ.7.5 కోట్లు, జఫర్‌గడ్‌కు రూ.6 కోట్లు, ఖిలాషాపూర్‌కు రూ.4.50 కోట్లు, ఇతర అభివృద్ధి పనులకు మరో రూ.2 కోట్లు మంజూరు చేసిందన్నారు. అంతకు ముందు జిల్లాలో పర్యాటక అభివృద్ధి కోసం రూ.3 కోట్లు కేటాయించిందని, సంబంధిత పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో జనగామ జిల్లా ప్రకృతి పరంగా, పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందనడంలో అతిశయోక్తి లేదన్నారు.

2025 నాటికి టూరిజం స్పాట్..

2025 నాటికి తెలంగాణను టూరిజం స్పాట్ గా మార్చేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలోని రామప్ప, ములుగు గణపురంలోని కోటగుళ్లను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామన్నారు. ఫణిగిరి కొండ, నేలకొండపల్లి, కోటిలింగాలను కలుపుతూ పర్యాటక ప్రదేశంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కులీ కుతుబ్‌షా కోటకు మరింత వన్నె తెచ్చేలా రూ.200 కోట్లతో తీర్చిదిద్దుతున్నామని అన్నారు. సోమశిల ప్రాజెక్టును ప్రపంచ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు రూ.300 కోట్లు, మేడారం, రామప్ప, బొగత జలపాతం కోసం రూ.90 కోట్లు కేటాయిస్తామన్నారు. జఫర్‌గఢ్, ఖిలాషాపురం, తాటికొండ, భువనగిరి కోటలను కలిపి ఫోర్ట్ సర్క్యూట్‌గా ఏర్పాటు చేస్తామన్నారు. పాలకుర్తి, కొలనుపాక, కొడవటూరు సిద్దుల గుట్ట, హస్తకళల కు ప్రఖ్యాతి గాంచిన పెంబర్తి, పెయింటింగ్ కళలకు పేరు పొందిన చేర్యాల ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు.

ఏ అవకాశాన్నీ వదులుకోం..

పర్యాటక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా తెలంగాణ ప్రాంత వైశిష్ట్యం తనకు సంపూర్ణంగా తెలిసినందున తన శాఖ ద్వారా ఏ అవకాశాన్ని కూడా చేజారకుండా తెలంగాణ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తామన్నారు. వచ్చే పదేళ్లలో జనగామను పూర్తి స్థాయి టూరిజం హబ్‌గా మార్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రతిపాదనలు సమర్పించినట్లు తెలిపారు. ఇప్పటికే కొన్ని నిధులు కూడా మంజూరయ్యాయని, కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా భారీగా నిధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు.

గ్రామీణ విద్యార్థులు దేన్నైనా ఎదుర్కొంటారు..

తాను జనగామ జిల్లా ఓబుల్ కేశ్వాపూర్‌లో జన్మించి అక్కడే ఏడవ తరగతి వరకు ప్రాథమిక విద్యాభ్యాసం చేశానని గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకే అన్ని పరిస్థితులను ఎదుర్కొనే శక్తి ఉంటుందని, మానసికంగా ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొంటారని అన్నారు. విద్యార్థులు ముందుగా ఆందోళనను వదిలిపెట్టాలని, దేంట్లోనూ తాము తక్కువ కాదు అనుకుంటూ పట్టుదలతో కష్టపడి చదవాలని సూచించారు. అప్పుడే అనుకున్నది సాధించవచ్చునన్నారు.

కష్టాల కడలిని ఈదుకుంటూ ఉన్నత శిఖరాలకు..

నేడు ఉన్నత స్థానంలో ఉన్న బుర్రా వెంకటేశం చిన్నప్పుడు కష్టాల కడలిని ఈదినవారే. తన ఏడేళ్ల ప్రాయంలోనే తండ్రి మరణించారు. అయినప్పటికీ కృంగిపోలేదు. స్వగ్రామంలో వంద గజాల ఇల్లు తప్ప ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. దీంతో వెంకటేశంను చదివించేందుకు తల్లి వ్యవసాయ పనులకు వెళ్లేది. తనుకూడా సెలవులు ఉన్నప్పుడు తల్లితో కలిసి వ్యవసాయ పనులకు వెళ్లేవారు. పాలిటెక్నిక్ చేస్తున్న సమయంలో హైదరాబాద్‌లోని విద్యానగర్‌లో ట్యూషన్స్ చెప్పేవారు. గౌడ హాస్టల్‌లో ఉంటూ సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేరయ్యారు. సివిల్ సర్వీసెస్ మొదటి ప్రయత్నంలోనే కస్టమ్స్ అప్రయిజర్‌గా ఉద్యోగం పొందారు. నాలుగోసారి ఆలిండియా 15వ ర్యాంకు సాధించారు.

ప్రొఫైల్

- **పేరు:** బి.వెంకటేశం
- **పుట్టిన తేది:** 10-4-1968
- **భార్య పేరు:** గీతాలక్ష్మి
- **పిల్లలు:** కుమారుడు యోగి ప్రకాశ్ (అమెరికాలో ఉద్యోగం), కుమార్తె భవ్య (బెంగుళూరులో పీజీ చేస్తోంది)
- **విద్యాభ్యాసం:** 1989లో బీఏ (బీఆర్. అంబేద్కర్ కళాశాల,హైదరాబాద్), 1992లో ఎల్ఎల్‌బి(లా కళాశాల ఉస్మానియా యూనివర్సిటీ), 1995లో ఐఏఎస్
- **ప్రస్తుత ఉద్యోగం:** టూరిజం అండ్ కల్చరల్ ప్రిన్సిపల్ సెక్రటరీ
- **హాబీలు:** మ్యూజిక్ వినడం, భాషా పుస్తకాలు చదవడం.
- అనుభవం: 20 సంవత్సరాలకు పైగా ప్రభుత్వ ఉన్నత స్థాయి ఉద్యోగాలలో పని చేయడం

చేసిన ఉద్యోగాలు:

- 1993-95 బెంగుళూరులో కస్టమ్స్ అధికారిగా
- 1995-96 ముస్సోరీలో ట్రెయినీ ఐఏఎస్ అధికారిగా
- 1996-97 అదిలాబాద్‌లో అసిస్టెంట్ కలెక్టర్‌గా
- 1997-99 రాజమండ్రి మరియు రంప చోడవరం సబ్ కలెక్టర్‌గా
- 1999-2001వరంగల్ లో కుడా వైస్‌చైర్మన్‌గా
- 2001-04 వరంగల్ మునిసిపల్ కమిషనర్‌గా
- 2004-05 ఆర్థిక శాఖ జాయింట్ సెక్రటరీగా
- 2005-08 మెదక్ జిల్లా కలెక్టర్‌గా
- 2008-09 గుంటూరు జిల్లా కలెక్టర్‌గా
- 2009-10 టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా
- 2010-11వైద్య ఆరోగ్య శాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా
- 2011-12ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కమిషనర్‌గా
- 2012-15ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్‌గా
- 2015లో ఏడు నెలలు హోంశాఖ కార్యదర్శిగా
- 2016 నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజనాభ్యుదయ,పర్యాటక, సాంస్కృతిక శాఖల కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి చేయండి

అధికారులకు కలెక్టర్ ఆదేశాలు ● కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష



డబుల్‌బెడ్‌రూం ఇళ్ల సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ, ఆంధ్రజ్యోతి: ఈ నెలఖారు నాటికి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లపై క్షేత్రస్థాయిలో సర్వే పనులు పూర్తి చేయాలని కలెక్టర్ శ్రీదేవసేన సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లాలోని నియోజకవర్గాల వారీగా చేపట్టిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం ప్రగతిపై కలెక్టరేట్‌లో ఎమ్మెల్యేలు డాక్టర్ టి.రాజయ్య, ఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో పెండింగ్‌లో ఉన్న ఇళ్ల గురించి, ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లింపుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ గృహాల గురించి క్షేత్రస్థాయిలో జరపాల్సిన విచారణ త్వరగా పూర్తి చేసి లబ్దిదారులకు బిల్లుల చెల్లించాలని సూచించారు.

పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీలకు ఎదురయ్యే సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించి త్వరిగతగిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు మార్గం సుగమం చేయాలన్నారు. కలెక్టర్ శ్రీదేవసేన మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సమస్యలను తన దృష్టికి తెస్తే పరిష్కరిస్తానన్నారు. సమావేశంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ గాంధీనాయక్, హౌసింగ్ ఈఈ దామోదర్, డీఈలు, తహసీల్దార్‌లు పాల్గొన్నారు.

కళాకారులకు ప్రోత్సాహమందిస్తా

● ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు



కళాకారులకు పారితోషికం చెక్కులు అందిస్తున్న కలెక్టర్ శ్రీదేవసేన

జనగామ కల్చరల్: కళాకారులను ప్రోత్సహించేందుకు తన వంతు కృషి చేస్తానని పాలకుర్తి ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని లయన్స్ భవన్‌లో పర్యాటక, భాషా సాంస్కృతిక, యువజనాభ్యుదయ శాఖల వారి సౌజన్యంతో తెలంగాణ మహాసభ, తెలంగాణ రంగస్థల, సినీకళాకారుల సంఘం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర పునరంకిత కళోత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి సంఘం వ్యవస్థాపక గౌరవాధ్యక్షుడు డాక్టర్ వీరమల్ల సోమదేవరాజు అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కళాకారుల వెన్నంటి ఉండి వారి అభ్యుదయానికి సోమదేవరాజు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

కలెక్టర్ శ్రీదేవసేన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని నలుదిశలా వ్యాపింపజేసేందుకు కళాకారులు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ కళాబృందాలకు, కవులకు, రచయితలను సన్మానించి, పారితోషికం చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనగామ, సిద్దిపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, సూర్యాపేట, యాదాద్రి జిల్లాల కళాకారులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన సహకార సంస్థ చైర్మన్ గాంధీనాయక్, చిందు యక్షగాన కళాబృందం జిల్లా అధ్యక్షులు గడ్డం పరశురాములు, ప్రముఖ చిందు కళాకారుడు గడ్డం సమ్మయ్య, సిద్దిరాములు పాల్గొన్నారు.

గుడిసెవాసుల దీక్షలు విరమణ



నిమ్మరసం ఇచ్చి దీక్షలను విరమింపజేస్తున్న నాయకులు

జనగామ టౌన్: జిల్లా కేంద్రంలోని ఏసీరెడ్డినగర్‌లో కలెక్టరేట్ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ దీక్షలు చేస్తున్న గుడిసెవాసులు శనివారం దీక్షలు విరమించారు. 195 రోజులుగా దీక్షలు సాగిస్తున్న గుడిసెవాసుల్లో అధికారులు 164 మందిని గుర్తించడం, అర్హులకు డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు, కొందరికి ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం నుంచి హామీ రావడంతో దీక్షలు విరమిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లా సాధన జేఏసీ చైర్మన్ ఆరుట్ల దశమంత్‌రెడ్డి, నాయకులు డాక్టర్ రాజమౌళి, డాక్టర్ లక్ష్మీనారాయణనాయక్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కొండం మధుసూధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఆకుల వేణుగోపాల్‌రావు, ఎంఆర్‌పీఎస్ నాయకులు రాగళ్ల ఉపేందర్, కన్నారపు పరుశరాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి ఉడుత రవియాదవ్, తదితరులు దీక్షలు విరమింపజేసి గుడిసెవాసుల పోరాటాన్ని అభినందించారు. ఈ సందర్భంగా గుడిసెవాసులు ఈ ప్రాంత ఎమ్మెల్యేలు, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



పాలంపేటలోని రామప్ప దేవాలయంలో కూలిపోయిన ప్రాకారం

కూలిన రామప్ప దేవాలయం తూర్పు ప్రాకారం

వెంకటాపురం (రామప్ప) : జయశంకర్ జిల్లా వెంకటాపురం మండలంలోని పాలంపేట గ్రామంలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండడంతో సుప్రసిద్ధ రామప్ప దేవాలయం తూర్పు ప్రాకారం(ప్రహరీగోడ) శనివారం కూలింది. గతంలో తూర్పు ముఖద్వారం కూలిపోగా దానిని అనుకుని ఉన్న సుమారు 36 మీటర్ల పొడవైన గోడ పూర్తిగా నేలమట్టమైంది. నంది మంటపం వెనుక ఉన్న గోడ కొంతకాలంగా శిథిలావస్థలో ఉంది. రాతి శిలలతో నిర్మించిన గోడను పురావస్తు శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతోపూర్తిగా కూలిపోయింది. కామేశ్వరాలయాన్ని పునరుద్ధరణ పేరుతో విప్పి కుప్పపెట్టిన అధికారులు పునర్నిర్మాణం మాత్రం చేయలేదు. ఇప్పటికైనా పురావస్తు శాఖ అధికారులు పట్టించుకుని రామప్ప పరివార ఆలయాలను పునరుద్ధరించాలని భక్తులు, సందర్శకులు కోరుతున్నారు.

చక్రాల వాగులో చిక్కుకున్న కానిస్టేబుల్

● గంటపాటు నరకయాతన ● కాపాడిన గిరిజనులు



ఒర్రెలో కొట్టుకుపోతూ చెట్టు సాయంతో వరదలో చిక్కుకున్న కానిస్టేబుల్ నాగేశ్వర్‌రావు

ములుగు(జయశంకర్ జిల్లా) : ఓ కానిస్టేబుల్ వరదలో చిక్కుకొని గంటపాటు నరకయాతన అనుభవించాడు. ములుగు మండలం పంచోత్కులపల్లి గ్రామ సమీపంలో భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న చక్రాల ఒర్రెను దాటే క్రమంలో శనివారం ఈ సంఘటన చోటుచేసుకుంది. మంగపేట పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సైగా పనిచేస్తున్న దోజె సారయ్య శుక్రవారం విధి నిర్వహణలో ఉండగా గుండెపోటుతో మరణించగా స్వగ్రామమైన కొత్తూరు గ్రామపంచాయతీ పరిధి పంచోత్కులపల్లిలో శనివారం అంత్యక్రియలుజరిగాయి. దూరపు బంధువైన సారయ్యను చివరి చూపు చూసేందుకు వరంగల్ రూరల్ జిల్లా నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న జయశంకర్ జిల్లా ఏటూరునాగారం మండలం తుపాకులగూడానికి చెందిన మల్లెల నాగేశ్వర్‌రావు తోటి సిబ్బందితో కలిసి వచ్చాడు. తిరుగు ప్రయాణమైన క్రమంలో దారిమధ్యలోని చక్రాల ఒర్రె రోడ్డుపై నుంచి ప్రవహిస్తోంది. కాలినడకన దాటే ప్రయత్నం చేసిన నాగేశ్వర్‌రావు ఒక్కసారిగా నీటి ఉధృతికి కొట్టుకుపోయాడు. కొద్దిదూరం వెళ్లగానే ఓచెట్టును అదును చేసుకొని ఆగిపోయాడు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూస్తున్నవారు తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. వరద అంతకంతకు పెరుగుతుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. నాగేశ్వర్‌రావును అప్రమత్తం చేస్తూనే గ్రామస్థులు బయటకు తీసుకువచ్చేందుకు ప్రయత్నించారు. గంట పాటు వరదలో నరకయాతన పడ్డ నాగేశ్వర్‌రావు తాడు సహాయంతో మెల్లగా ఒడ్డుకు చేరుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ములుగు పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.

పరిశ్రమల స్థాపనకు ఓరుగల్లు అనుకూలం

● ప్రతిభావంతులైన నిరుద్యోగులకు టాస్క్ ద్వారా శిక్షణ ● వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్

సుబేదారి(హన్మకొండ): పరిశ్రమల స్థాపనకు ఓరుగల్లులో అనుకూలవాతావరణం ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు.తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్అండ్‌నాలెడ్జ్(టాస్క్) ప్రతినిధులు, వివిధ పరిశ్రమల నిర్వాహకులతో హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ నగర అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ రూ.300 కోట్లు కేటాయించారని తెలిపారు. హైదరాబాద్ తర్వాత అతి పెద్ద రాజధానిగా వరంగల్ నిలవాలనే ఉద్దేశంతో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ పరిశ్రమలు, ఐటీ సెక్టార్లు ఇక్కడికి తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు. ఎడ్యుకేషన్ హబ్‌గా ఉన్న వరంగల్ అనేక ఇంజనీరింగ్ కళాశాలల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో టాస్క్ రీజినల్ సెంటర్‌ను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఐటీ, ఇతర కంపెనీలు లేక ప్రతిభావంతులువలన వెళ్తున్నందున తెలుత టాస్క్ సెంటర్లను నెలకొల్పి క్రమేపి పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఇక్కడ కాటన్, మిర్చి, టెక్స్‌టైల్ పరిశ్రమల స్థాపనకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే స్కిల్డ్ లేబర్ శిక్షణ కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల అనుభవాలను, పని తీరు ఆధారంగా టాస్క్‌లో అవకాశాలు ఉంటాయన్నారు. త్వరలో యూత్ కోసం సెమినార్ ఏర్పాటు చేసి నైపుణ్యంపై కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. వరంగల్‌లో ఉన్న ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలతో పాటు నిట్, ఇతర వృత్తి విద్యా కళాశాలల ద్వారా సుమారు 40వేల మంది విద్యార్థులు పట్టభద్రులై ఉపాధి అవకాశాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వరంగల్ నగర యువత సంక్షేమం కోసం రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌తో పలుమార్లు చర్చించగా టాస్క్ సెంటర్ ఏర్పాటు చేయడానికి సమ్మతించారని ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ తెలిపారు. ఈ సమావేశంలో టాస్క్ సీఈవో సుజీవ్‌నాయర్, ఓఎస్‌డీ సూర్యప్రకాశ్, టాస్క్ ప్రతినిధులు బి.రమేష్, జి.సుధీర్, రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

గొడుగులు పట్టుకుని విధులు

గంగారం (మహబూబాబాద్ జిల్లా) : గంగారంలోని మండల రెవెన్యూ కార్యాలయం వర్షాలకు కురుస్తుండడంతో సిబ్బంది శనివారం గొడుగులు పట్టుకుని విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. కొత్త మండలానికి భవనాలు నిర్మించకపోవడంతో పాత ఉపాధ్యాయుల క్వార్టర్‌లో తహసీల్దార్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో రెండు రోజులుగా కురుస్తున్న వానలకు కార్యాలయంలోని ప్రతీ గది కురుస్తోంది. దీంతో రెవెన్యూ సిబ్బంది గొడుగులు పట్టుకునివిధులు నిర్వహిస్తున్నారు. రెవెన్యూ రికార్డులు, కంప్యూటర్లు సైతం తడుస్తుండటంతో టార్పాలిన్ కవర్లు కప్పి ఉంచారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కార్యాలయ భవనం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు.



విధుల్లో గొడుగు పట్టుకుని ఉన్న సిబ్బంది



మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉధృతంగా ప్రవహిస్తున్న బొగత జలపాతం

ఉధృతంగా ప్రవహిస్తున్న బొగత జలపాతం

వాజేడు (జయశంకర్ జిల్లా) : వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలోగల బొగత జలపాతం ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తోంది. జలధారలు సుమారు 50 అడుగుల ఎత్తు నుంచి కిందకు వస్తుండడంతోజలపాతం నిండు కుండలా ప్రవహిస్తోంది. దీంతో బొగత జలపాతం అందాలు రెట్టింపుఅయ్యాయి. జలపాతం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఇటీవల నిర్మించిన రాళ్ల కట్టలు కొంతమేర దెబ్బతిన్నాయి. జలపాతం అందాలను చూసేందుకు శనివారం పర్యాటకులు పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులకు జలపాతం అందాలు కొత్తఅనుభూతులను మిగులుస్తున్నాయి. అలాగే జలపాతంవద్ద రెస్క్యూ టీం రక్షణ చర్యలను పటిష్టం చేసింది.

బొగత అందాలను ఆస్వాదించండి

రాష్ట్ర బేవరీజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్

జలపాతం వద్ద అటవీశాఖ ఆధ్వర్యంలో హరితహారం

వాజేడు(జయశంకర్ జిల్లా) : తెలంగాణ నయాగారాగా పేరుగాంచిన వాజేడు మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో గల బొగత అందాలను ఆస్వాదించాలని రాష్ట్ర బేవరీజెస్ కార్పొరేషన్ చైర్మన్ దేవీప్రసాద్ అన్నారు. బొగత జలపాతాన్ని శనివారం ఆయన సందర్శించి అటవీశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన హరితహారంలో భాగంగా ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చక్రధర్‌రావుతో కలిసి మొక్క నాటారు. అనంతరం జలపాతం వద్దకు చేరుకుని అందాలకు మంత్రముగ్ధులయ్యారు. టీఎన్‌జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు రవీందర్, మిగిలిన సభ్యులు, స్నేహితులు, కుటుంబసభ్యులతో కలిసి జలపాతం అందాలను వీక్షించారు. జలపాతం విశేషాలను స్థానిక రేంజర్ డోలి శంకర్‌ను అడిగి తెలుసుకున్నారు. జలపాతం వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అటవీశాఖ ఉద్యోగులు, స్థానికులు, పర్యాటకులు దేవీప్రసాద్‌తో కలిసి సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా దేవీప్రసాద్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ చాలా వెనుకబడిపోగా, ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జలపాతం అభివృద్ధిలో కలెక్టర్ మురళిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ జలపాతం రాష్ట్రంలో ప్రధాన పర్యాటక కేంద్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే హరితహారం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని దేవీప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జీకే.శ్రీనివాస్, ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఈవోపీఆర్డీ నిమ్మటూరి వెంకటేశ్వర్‌రావు, రేంజర్ శంకర్, ఎఫ్‌బీవోలు కేవల్‌రామ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



జలపాతం సమీపంలో మొక్క నాటుతున్న దేవీప్రసాద్, ఐటీడీఏ పీవో

22న నర్సింగ్ ఉద్యోగాలకు జాబ్‌మేళా

కాకతీయ కాలనీ(హన్మకొండ): వరంగల్ ములుగురోడ్డులోని ప్రభుత్వ ఐటీఐ క్యాంపస్‌లో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో ఈనెల 22న 150 నర్సింగ్ ఉద్యోగాల భర్తీకి జాబ్‌మేళా నిర్వహించనున్నట్లుఅర్బన్ జిల్లా ఉపాధి అధికారి వి.వెంకటపతి ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ అపోలో హోం కేర్‌లో నర్సింగ్ ఉద్యోగాలకుకోసం నిర్వహించే జాబ్ మేళాలో పాల్గొనే అభ్యర్థులు 20-35ఏళ్లు కలిగి ఏఎన్ఎం/జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ అర్హత కలిగి ఉండాలన్నారు. ఎంపికైన వారికి రూ.14,500 నుంచి రూ.21వేల వరకువేతనం చెల్లిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు బయోడేటాతో విద్యార్హత జిరాక్స్ కాపీలను తీసుకుని 22న ఉదయం 10 గంటల వరకు పాల్గొనాలన్నారు.

స్పాన్సర్ కోటా సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

కేయూ క్యాంపస్ (కాళోజీ జంక్షన్) : కాకతీయ యూనివర్సిటీ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులలో స్పాన్సర్ కోటా కింద అడ్మిషన్లు పొందేందుకు ఈ నెల 27వ తేదీ వరకు గడువు ఉందని కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.వెంకయ్య తెలిపారు. స్పాన్సర్ కోటాలో ఎంఎల్ఐసీ, ఎంఎస్సీ బాటనీలో 4, ఎంఎస్సీ ఐదేళ్ళ బయోటెక్నాలజీ, ఎంఎస్సీ ఐదేళ్ళ కెమిస్ట్రీలో 6, ఎంఎస్‌డబ్ల్యూ ఆర్ట్స్ కళాశాలలో 10సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రకటించారు. అభ్యర్థులు కేయూ పీజీ సెట్ 2017లో ఉత్తీర్ణులై ఉండాలని, ఏదేని సంబంధిత పరిశ్రమ, కంపెనీ నుంచి ఆమోద పత్రాన్ని జతపరుచాలని తెలిపారు. ఫీజు వివరాలను అడ్మిషన్ల డైరెక్టరేట్ కార్యాలయంలో పొందాలని పేర్కొన్నారు.

ఇక భయముండదు..



మహబూబాబాద్‌లోని రామన్నపేట ప్రభుత్వ పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రీతీమీనా

'ఆరుబయట'కు చెక్

ఆంధ్రజ్యోతి ఫొటో కథనానికి కలెక్టర్ ప్రీతీమీనా స్పందన.. సందర్శన

తాత్కాలికంగా ప్రత్యామ్నాయ భవనం

సర్కార్ భూమిలో నిర్మాణానికి ఆదేశాలు

మహబూబాబాద్, ఆంధ్రజ్యోతి: ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం రోజున 'భయం భయంగా ఆరుబయటకు' శీర్షికన ఆంధ్రజ్యోతి మెయిన్‌లో ప్రచురితమైన ఫొటోకథనానికి జిల్లా కలెక్టర్ ప్రీతిమీనా స్పందించారు. స్వయంగా జిల్లా అధికార యంత్రాంగంతో కలిసి మహబూబాబాద్‌లోని రామన్నపేటకాలనీలోఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను శనివారం సందర్శించారు. 17 ఏళ్లుగా అద్దె భవనంలో పాఠశాల నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల ఏర్పాటుకు ప్రభుత్వ పరంగా నిధుల మంజూరి ఎందుకు జరుగలేదని అధికారులను అడిగారు. విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో రెండుసార్లు నిధులు మంజూరైనప్పటికీ సద్వినియోగం చేసుకోకపోవడం వల్ల అవి ఇతర పాఠశాలలకు మళ్లించారని తెలుసుకుని ఇకనైనా అధికారులు బాధ్యత గుర్తెరిగి పనిచేయాలని కలెక్టర్ ప్రీతిమీనా హెచ్చరించారు. మరుగుదొడ్లు లేని దుస్థితిలో చుట్టూ దట్టంగా పెరిగిన పొదల్లోకి భయం..భయంగా ఆడపిల్లలు వెళ్లివస్తున్న దైన్యంపై ఆరా తీశారు. ఆ భవనాన్ని వెంటనే ఖాళీ చేయాలని డీఈవో నాగేశ్వర్‌రావును ఆదేశించారు. ప్రత్యామ్నాయంగా సమీపంలోని ప్రభుత్వ పాఠశాలల్లో తరగతులు నిర్వహించాలని సూచించగా విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం తెలపడంతో స్వయంగా కలెక్టరే అక్కడికి సమీపంలో అద్దె భవనాల కోసం కాలనీవాసులను అడిగితెలుసుకున్నారు. కొద్ది దూరంలో ఆర్‌సీసీతో మూడు గదులు, మరుగుదొడ్లు కలిగి ఉన్న ఒక భవనాన్ని పరిశీలించారు. సోమవారం నుంచి అందులోనే ఈ పాఠశాల తరగతులు ప్రారంభించాలని ఆదేశించారు. ఈ లోగా సదరు భవనానికి సున్నం వేయించి మరమ్మతులుంటే పూర్తి చేయించాలని అధికారికి సూచనలిచ్చారు. రామన్నపేట కాలనీ నుంచి బడి వరకు సుమారు 200 మీటర్ల రోడ్డు వేయడానికి రూ.9లక్షలు కేటాయించాలని ఇన్‌చార్జి మునిసిపల్ కమిషనర్, ఆర్డీవో భాస్కర్‌రావుకు చెప్పారు. ఆ బడి పరిసరాల్లోనే ఉన్న దేవాదాయ భూమిని పాఠశాలకు కేటాయించి త్వరలోనే సొంత భవనం నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఆ భూమి వెంటనే ఖరారు చేయాలని ఆదేశాలిచ్చారు. ఆపై రామన్నపేటకాలనీ సర్కార్ బడిని సందర్శించిన ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ ఇంత దైన్యంగా ఉందని తన దృష్టికి రాలేదన్నారు. కాలనీలో రోడ్ల అభివృద్ధికి నియోజకవర్గ నిధుల నుంచి రూ.5లక్షలు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నీళ్లలో కస్తూర్బా సందర్శన..

మహబూబాబాద్ ధర్మన్న కాలనీలో చెరువు శిఖంలో చుట్టూ నీరుచేరి నడవలేని స్థితిలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయం గురించి తెలుసుకున్న కలెక్టర్ ప్రీతిమీనా అధికారులతో అక్కడికి చేరుకున్నారు. శిఖం భూమిలోనే స్కూల్ నిర్మాణం చేయడం తప్పిదంగా గుర్తించారు. నీటిని బయటకు పంపి తాత్కాలికంగా కంకరచూర (స్టోన్‌క్రష్) వేయించి మార్గం సుగమం చేయాలన్నారు. పాఠశాల వెనుక కూడా పగిలి ఉండడాన్ని గుర్తించి బాలికలకు సెక్యూరిటీ పరంగా ఇలా ఉండడం సరికాదని స్పెషల్ ఆఫీసర్‌ను మందలించారు. రాత్రిపూట లైట్ ఉండేలా ఏర్పాటు చేయాలని మునిసిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌ను ఆదేశించారు. మరుగుదొడ్లను పరిశీలించారు. మొత్తం 195 మంది పిల్లలకు తక్కువ ఎందుకు ఉన్నారని ఇన్‌చార్జిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విద్యాలయాన్ని కూడా ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సందర్శించి పిల్లల బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

తహసీల్దార్‌ను దూషించిన సర్పంచ్ అరెస్టు

భీమదేవరపల్లి(వరంగల్ అర్బన్ జిల్లా) : భీమదేవరపల్లి తహసీల్దార్ కిరణ్‌కుమార్‌ను దూషించి దాడికి యత్నించిన మాణిక్యాపూర్ సర్పంచ్ వనపర్తి రాజయ్యను శనివారం అరెస్టు చేసినట్లు ముల్కనూర్ ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్‌ను వీఆర్ఏ విధుల పట్ల సర్పంచ్ రాజయ్య ప్రశ్నించారు. గ్రామంలోని గ్రామసేవకులు తహసీల్దార్ కార్యాలయంలో పనిచేస్తుండడంతో ఇబ్బందులు తలెత్తున్నాయని రాజయ్య కేక లేశారు. సిబ్బంది విషయం డిప్యూటీ తహసీల్దార్ చూస్తారని చెబుతున్నా పట్టించుకోక తహసీల్దార్‌పై చిందులు వేశాడు. అంతేకాకుండా విధులకు ఆటంకం కల్పించి తీవ్ర పదజాలంతో దూషిస్తూ తహసీల్దార్‌పై దాడికి ప్రయత్నించాడు. దీంతో తహసీల్దార్ కిరణ్‌కుమార్ శుక్రవారం రాత్రి ముల్కనూర్ పోలీస్‌స్టేషన్‌లో సర్పంచ్‌రాజయ్యపై ఫిర్యాదు చేయగా, శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

రెవెన్యూ సిబ్బంది నిరసన..

తహసీల్దార్ కిరణ్‌కుమార్‌పై దౌర్జన్యంగా వ్యవహరించిన మాణిక్యాపూర్ సర్పంచ్ వనపర్తి రాజయ్య తీరు పట్ల రెవెన్యూ సిబ్బంది శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పోతిరెడ్డి రవీందర్, ఆర్ఐ సదానందం, సీనియర్ అసిస్టెంట్ రజినీకాంత్, వీఆర్వోలు, కంప్యూటర్ ఆపరేటర్, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

పాకిస్తాన్ ఖైదీ హర్షద్‌కు విముక్తి

వరంగల్ సెంట్రల్ జైలులో 14ఏళ్ల శిక్షా కాలం పూర్తి

సిట్, అబిడ్స్ పోలీసులకు అప్పగించిన జైలు అధికారులు



జిల్లా జైలు నుంచి హర్షద్‌ను సిట్‌కు అప్పగిస్తున్న సిబ్బంది

వరంగల్ అర్బన్ క్రైం : దేశద్రోహం కేసులో 14 సంవత్సరాలపాటు శిక్ష అనుభవించిన పాకిస్తాన్ దేశానికి చెందిన మహమ్మద్ హర్షద్ అహ్మద్(53)అనే ఖైదీకి జైలు నుంచి విముక్తి లభించింది. వరంగల్ సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ మందారపు సంపత్ తెలిపిన ప్రకారం... పాకిస్తాన్ దేశంలోని రహింయారహీ జిల్లాకు చెందిన హర్షద్ అహ్మద్ హైదరాబాద్‌లో ఉంటూ దేశభద్రతా రహస్యాలు, నకిలీ పాస్‌పోర్టులు తయారు చేస్తూ 2004లో హైదరాబాద్‌లోని అబిడ్స్ పోలీసులకు పట్టుబడ్డాడు. అతనిపై దేశద్రోహం కేసుతో పాటు అఫిషియల్ సర్వీస్ యాక్ట్, ఐపీసీ 120బి కింద కేసులు నమోదైనట్టు తెలిపారు. కొంతకాలం జైలు జీవితం అనుభవించినా అతనిలో మార్పు రాలేదు. పాత నేరాలకు పాల్పడగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. నిందితుడు తప్పులను ఒప్పుకోవడంతో హైకోర్టు 2009 ఏప్రిల్ 30న 14 సంవత్సరాల పాటు జీవిత ఖైదీగా శిక్ష విధించింది.

ముందుగా చర్లపల్లి జైలు, ఆ తర్వాత విశాఖపట్నం, 2014 జూన్ 7న వరంగల్ కేంద్ర కారాగారానికి హర్షద్ అహ్మద్‌ను తరలించారు. అప్పటినుంచి అతను ఇక్కడే శిక్ష అనుభవిస్తున్నాడు. 16 ఆగస్టు 2016 వరకు హర్షద్ అహ్మద్ శిక్షా కాలం ముగిసింది. సొంత దేశం నుంచి అనుమతి రాకపోవడంతో మరో సంవత్సరం పాటు ఇక్కడి జైలులోనే ఉండాలని ప్రభుత్వం ఆదేశించింది. సంవత్సర కాలం తర్వాత రాష్ట్ర జైళ్లశాఖ డీజీ వీకే సింగ్ ప్రత్యేక శ్రద్ధతో మినిస్ట్రీ ఆఫ్ హోం అఫైర్స్ ఫారినర్ డివిజన్ శాఖ హర్షద్ అహ్మద్‌ను విడుదల చేసేందుకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో శనివారం ఉదయం హైదరాబాద్ సిట్ అధికారులు, అబిడ్స్ పోలీసులకు హర్షద్ అహ్మద్‌ను అప్పగించామని చెప్పారు. ఈ నెల 22న ఎఫ్ఆర్ఆర్వో అమృత్‌సర్‌లోని వాఘా సరిహద్దులో పాకిస్తాన్ రేంజర్స్‌కు అప్పగిస్తారని తెలిపారు. తన ఆరోగ్యం పట్ల వరంగల్ సెంట్రల్ జైలు అధికారులు మంచి శ్రద్ధ కనబరిచారని, ఇక్కడి నుంచి వెళ్తుంటే బాధగా ఉందని హర్షద్ అహ్మద్ మీడియాతో చెప్పాడు. కాగా, సిట్ ఎస్ఐలు సత్యనారాయణ, అక్బర్, కానిస్టేబుల్ మల్లేశ్, జైలర్ నర్సింహస్వామి, అకౌంటెంట్ సారయ్య హర్షద్‌ను అప్పగించే సమయంలో అక్కడ విధుల్లో ఉన్నారు.

అధికారులపై కడియం ఆగ్రహం

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ సస్పెన్షన్‌కు ఆదేశాలు

సమీక్షకు వివరాలతో రాలేదని మండిపాటు





సమీక్షలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్‌కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కడియం శ్రీహరి

జనగామ, ఆంధ్రజ్యోతి : జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శనివారం దేవాదుల ఎత్తిపోతల పథకం, మిషన్ భగీరథ తదితర అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షలో ఉపముఖ్యమంత్రి కడియంశ్రీహరి అధికారులపై మండిపడ్డారు. జనగామ డివిజన్ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్‌కుమార్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసి సస్పెన్షన్‌కు ఆదేశించారు. మిషన్ భగీరథ పనుల పురోగతిపై కడియం శ్రీహరి, ప్రభుత్వ విప్ బి.వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యేలతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని లింగాలఘణపురం మండల పరిధిలో జరిగే మిషన్ భగీరథ పనులపై డీఈ అనిల్‌కుమార్‌ను వివరాలు కోరగా పనులకు సంబంధించిన పూర్తి వివరాలు లేకపోవడంతో తీవ్రంగా మందలించారు. ఇదే మండలంలోని కుందారం గ్రామంలో భగీరథ పనుల పురోగతిపై వాకబు చేయగా పనులు వంద శాతం పూర్తయ్యాయని డీఈ తెలిపారు. ఇదే విషయమై ఏజెన్సీ కాంట్రాక్టర్‌ను కడియం ప్రశ్నించగా పనులు పూర్తి కాలేదన్నారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే టి.రాజయ్య కూడా పనులు పూర్తికాలేదని తెలపడంతో కడియం డీఈ అనిల్‌కుమార్‌పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తంచేశారు. కనీస సమాచారం లేకుండా సమీక్ష సమావేశానికి హాజరు కావడం, తప్పుడు సమాచారం అందించి విధినిర్వహణలో నిర్లక్ష్యం చేసినందున వెంటనే డీఈని సస్పెండ్ చేయాల్సింగా ఎస్ఈని ఆదేశించారు.

డీఈకి షోకాజ్ నోటీసు..

జనగామ కలెక్టరేట్‌లో అభివృద్ధి పనులపై జరిగిన సమీక్షకు పూర్తి వివరాలతో హాజరు కాని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ అనిల్‌కుమార్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు కలెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. కలెక్టర్ శనివారం రాత్రి మాట్లాడుతూ పూర్తి సమాచారంతో సమీక్షకు హాజరు కాకపోవడానికి గల కారణాన్ని తెలుపుతూ సంజాయిషి కోరినట్లు తెలిపారు. ఈ మేరకు డీఈ అనిల్‌కుమార్‌ను వివరణ కోరినట్లు కలెక్టర్ తెలిపారు.

ముసురు వర్షం.. రైతుల్లో హర్షం


బస్టాండ్‌లో ముసురు వర్షంలో విద్యార్థుల పాట్లు

- జిల్లాలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వాన
- నెలరోజుల తర్వాత కరుణించిన వరుణుడు
- పంటకు ప్రాణం, చిత్తడిగా రోడ్లు

జనగామ, ఆంధ్రజ్యోతి : కరువు ప్రాంతమైన జనగామ జిల్లాలో రెండ్రోజులుగా కురుస్తున్న ముసురు వానలతో రోడ్లుచిత్తడిగా మారుతున్నాయి. జూలైలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడగా ఆగస్టులో చెదురుముదురు వర్షాలు కురవడంతో ఎండిపోయే దశకు చేరుకున్న పంటలు తిరిగి పచ్చగా మారాయి. వర్షాభావ పరిస్థితులతో బెంబేలెత్తిన అన్నదాతలు ముసురు వానలు కురుస్తుండడంతో ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ముసురు వాన కారణంగా జిల్లాకేంద్రంతో పాటు గ్రామాల్లో రోడ్లు చిత్తడిగా మారాయి. జనగామ జిల్లా కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నీరు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. అదే విధంగా చిరుజల్లులకే ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణం కొలనుగా మారింది. శనివారం జిల్లాలోని నర్మెట మండలంలో అత్యధికంగా 20 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. తరిగొప్పుల, చిలుపూరు, మండలాల్లో చిరుజల్లు కురిశాయి.



జనగామ రైల్వే అండర్ బ్రిడ్జి కింద వర్షపు నీరు చేరిన దృశ్యం, వర్షపు నీటితో నిండిన బస్ స్టేషన్ ప్రాంగాణం

దేవరుప్పులలో...

దేవరుప్పుల: మండలంలో గత నాలుగురోజులుగా కొన్ని చోట్ల ముసురుతో పాటు చిన్న చిరు జల్లు వర్షం కురుస్తున్నది. దీంతో నెల రోజులుగా వానచినుకు లేక ఎండు ముఖం పట్టిన మెట్ట పంటలతో పాటు, వరిపంటలకు కొంతలో కొంతమేర ఉపశమనం లభించిందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఖరీఫ్ సీజన్ మొదట్లో వర్షాలు ఆశాజనకంగా ఉండటంతో మండలంలోని గ్రామాల రైతులు పత్తి పంట 24వేల ఎకరాలు, పెసర 698ఎకరాలు, కంది 499 ఎకరాలు, వరి 1301ఎకరాలు సాగుచేశారు. ఆతర్వాత వరుణదేవుడు జాడలేకపోవటంతో అనేకచోట్ల పంటలు ఎండుముఖం పట్టాయి. ప్రస్తుతం కురుస్తున్న ముసురు వర్షం వల్ల నాటు వేసిన వరిపంటతో పాటు ఇతర పంటలకు కొంత ఊపిరి పోసినట్లైంది. వరుణదేవుడు పూర్తి స్థాయిలో కరుణిస్తే విత్తుకున్న పంటల్లో కొంత భాగమైనా పత్తి, వరి, కంది పంటలకు చేతికందే పరిస్థితి ఉందని పలువురు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.


దేవరుప్పులలో వర్షానికి వన్నెలందుకుంటున్న పత్తిచేలు

నర్మెటలో...

నర్మెట: గత నలభై ఐదు రోజులుగా మండలంలో సరైన వర్షాలు లేక మండల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న ముసురు వర్షాలకు రైతులు వేసిన పంటలకు ఊపిరి రావడంతో రైతులు ఊరట చెందుతున్నారు. చెరువులకు, కుంటలకు నీళ్లొచ్చె వాన రాకపోయిన, పంటలకు జీవం పోసే ముసురు వాన కురిసింది. శుక్రవారం ఉదయం నుంచి శనివారం ఉదయం వరకు 20 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. శనివారం మధ్యాహ్నం నుంచి ముసురు జోరు అందుకుంది. వర్షాలు లేక వరినాట్లు వేయడం నిలిపివేసిన రైతులు ముసురు వానతో నాట్లు వేయడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ముసురు వానకే మండలకేంద్రంలోని రోడ్లన్ని బురుదమయంగా మారాయి. ఆగష్టు నెలలోలైన చెరువులు, కుంటలు నిండుతాయని రైతులు ఆశతో ఉన్నారు.


నర్మెటలో కురుస్తున్న ముసురు వాన

వర్షంలోనే వారాంతపు సంత..!

దేవరుప్పుల: జనగామ-సూర్యాపేట రహదారిలోని దేవరుప్పుల బస్‌స్టేజీ సమీపంలో నిర్వహించే వారాంతపు సంతకు వర్షం కురవటంతో తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. శనివారం ముసురు వర్షం కురున్నప్పటికీ వ్యాపారులు గొడుగులు పెట్టుకొని కూరగాయలు విక్రయించారు. అలాగే కొనుగోలు దారులు కూడా గొడుగులను వినియోగించుకున్నారు. సంతకు స్వస్థలం, భవన సముదాయం లేకపోవటంతో రోడ్డుపై ఎండ, వర్షంలో విక్రయించాల్సి వస్తోంది. అయితే సంతకు స్వస్థలం కేటాయించి భవన సముదాయం కల్పించాలని వ్యాపారులు, స్థానికులు కోరుతున్నారు.


దేవరుప్పుల వారాంతపు సంత

సోమన్నకు వెండి కిరీటం బహూకరణ

పాలకుర్తి : సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయానికి భక్తులు వెండి కిరీటం, కలశం, మంగళహారుతులకు ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో సదానందం, ప్రధానర్చకుడు దేవగిరి రామన్న మాట్లాడుతూ పాలకుర్తికి చెందిన నీలోజు విద్య, వెంకటేశ్వర్లు, హైదరాబాద్‌కు చెందిన నీలోజు రమా, కిశోర్, సరిత, సునిల్, మీదికొండ శ్రావణి, ప్రవీన్ బహూకరించారని తెలిపారు. వీటి విలువ రూ. 60 వేలు ఉంటుందని పేర్కొన్నారు.


స్వామివారికి వెండి కిరీటం బహూకరిస్తున్న దృశ్యం

కస్తూర్బాలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాలకుర్తి : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల ప్రత్యేకాధికారి నవీన అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆమె మాట్లాడుతూ 2017-18 విద్యా సంవత్సరానికి గాను ఆరో తరగతిలో 12 సీట్లు, 7వ తరగతిలో 9, 8వ, తరగతిలో 8 విద్యార్థులను చేర్చుకోనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో చేరాలని కోరారు. వివరాలకు 7680946726 సెల్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

'మొక్కలతో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పాలి'

నర్మెట: పోలీస్‌స్టేషన్‌లలో మొక్కలు నాటి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పేలా చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు తెలిపారు. హరిత పోలీస్ స్టేషన్‌లో భాగంగా మండలకేంద్రానికి చెందిన అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఎస్సై వీరభద్రరావు సమక్షంలో పీఎస్‌లో స్వచ్ఛ పోలీస్‌స్టేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పిచ్చి మొక్కలను చెత్తచెదారాన్ని తొలగించారు. కార్యక్రమంలో కానిస్టేబుళ్లు ప్రశాంత్, ఉమేష్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఎనుగుల రాజు, వెలంగిణి, అశోక్, పవన్‌కల్యాణ్, సందీప్, మల్లేషం, శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.


పోలీస్‌స్టేషన్ పరిసరాలలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్న ఎస్సై, అంబేద్కర్ సంఘం సభ్యులు

లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

చిలుపూర్ : శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండలంలోని చిన్నపెండ్యాల లక్ష్మీ నరసింహాస్వామి దేవాలయంలో పూజారి యల్లంభట్ల కరుణాకర్ శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం చివరి శనివారం రోజు కావడంతో స్థానిక సర్పంచ్ తాళ్ళపల్లి సమ్మయ్య, ఎంపీటీసీ తాళ్ళపల్లి సంపత్‌కుమార్‌ల ఆధ్వర్యంలో గ్రామస్థులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పోచమ్మ, ఎల్లమ్మ దేవతలకు ప్రతీయేటా శ్రీలక్ష్మీ నర్సింహాస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టి ధూప దీప నైవేద్యాలను సమర్పిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పెండ్యాల ఉపేందర్ రావు, మాచర్ల రమేష్, ఆటో శ్రీనివాస్, తాళ్ళపల్లి వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ గుంపుల రవీందర్ రెడ్డి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.


దేవాలయం ఎదుట పూజలు చేస్తున్న గ్రామస్థులు

త్వరలో జనగామకు 'వజ్ర'

జనగామ,ఆంధ్రజ్యోతి : త్వరలో జనగామ ఆర్టీసీ డిపో నుంచి హైదరాబాద్‌కు నాన్‌స్టాప్ వజ్ర బస్సులు ప్రారంభమవుతాయని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి తెలిపారు. శనివారం జనగామడిపో నుంచి సికింద్రాబాద్‌కు నాన్‌స్టాప్ ఎక్స్‌ప్రెస్ బస్సు, వేములవాడకు సిద్దిపేట మీదుగా ఎక్స్‌ప్రెస్ బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్‌కు నాన్‌స్టాప్ బస్సులు కావాలని కోరిన వెంటనే రవాణాశాఖా మంత్రి మహేందర్‌రెడ్డి స్పందించి కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సను డిపోకు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా జిల్లాకేంద్రం నుండి హైదరాబాద్‌కు వజ్ర నాన్‌స్టాప్ బస్సులుకావాలని కోరామని అందుకు కూడా అంగీకరించారని త్వరలోనే వజ్ర బస్సులు డిపోకు చేరుకుంటాయన్నారు. జనగామ నుంచి వేములవాడకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం సిద్దిపేట మీదుగా ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రారంభించడం అభినందనీయమన్నారు. జనగామ బస్ స్టేషన్ విస్తరణకోసం ప్రతిపాదనలు సమర్పించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ప్రసూనలక్ష్మి, టీఎంయూ డిపో సెక్రటరీ ఎల్ ఎల్ పతి, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి కే.రాములు, ఆఫీస్ సూపరిటెండెంట్ రఘునాథ్, గ్యారేజ్ సెక్రెటరీ గిరిమల్లరాజు, నాయకులు రాజలింగం, దుర్గయ్య, రహీం, బి.రాజు, ప్రభాకర్, పి.శ్రీనివాస్, పి.మల్లయ్య,సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.


జెండా ఊపి నాన్‌స్టాప్ బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే


జలమయమైన బస్టాండ్ జంక్షన్


శాయంపేట మండలం వసంతాపూర్‌లో మత్తడి పోస్తున్న మొద్దుల చెరువు


జలమయమైన హన్మకొండ బస్టాండ్

పంటలకు ఊపిరి

- రైతన్నల్లో ఆనందాన్ని నింపిన వాన
- ఎండుతున్న దశలో ఆదుకున్న వర్షం
- పొంగుతున్న వాగులు.. నిండుకుండలా లక్నవరం
- ఇలాగే ఉంటే చెరువులన్నీ మత్తళ్ళు పోసే అవకాశం

□ ఆంధ్రజ్యోతి, వరంగల్ అర్బన్

వర్షం పంటలకు ఊపిరి పోసింది. రైతాంగానికి ఆనందాన్ని ఇచ్చింది. వరుణుడి జాడకోసం ఇన్ని రోజులుగా ఎదురుచూసిన రైతన్నలు రెండురోజులుగా కురుస్తున్న వర్షంతో ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో వర్షాలు లేక పంటలు ఎండి పోయే పరిస్థితి ఉన్న పరిస్థితిలో అల్పపీడన ద్రోణి రూపంలో వర్షం ఆపద్బాంధవుడిలా ఆదుకున్నదని ఆనంద పడుతున్నారు. పత్తి, మొక్కజొన్న, మిరప, పసుపు పంటలతోపాటు వరి నాటు వేసేందుకు ఈ వర్షం ఎంతో దోహదం చేస్తుందని ఆశ పడుతున్నారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఏటూరునాగారం లాంటి అటవీ ప్రాంతాల్లో రాకపోకలు స్తంభించాయి. ఇదే వర్షం మరో రెండు రోజులు కొనసాగితే ఉమ్మడి జిల్లాలోని చెరువులన్నీ మత్తళ్ళు పోసే అవకాశం ఉందని నీటి పారుదలశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

పొంగుతున్న వాగులు

ఎప్పుడూ ఉన్నట్టే బారీస్థాయిలో వర్షం జయశంకర్ జిల్లాలోని ములుగు, ఏటూరునాగారం పరిసర అటవీ ప్రాంతాల్లో కనిపిస్తోంది. వరంగల్ నగరంలో ఓ మోస్తరు వర్షం పడింది. మహబూబాబాద్, వరంగల్ రూరల్ జిల్లాల్లోనూ ఓ మోస్తరు వర్షం కురిసింది. జనగామ జిల్లాలో మాత్రం స్వల్పంగానే వర్షపాతం నమోదైంది. జయశంకర్ జిల్లా ఏటూరునాగారం మండలంలో జీడి వాగు, మనుమంతుల వాగు పొంగడంతో పరిసర ప్రాంతాల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. ములుగు మండలం సర్వాపూర్- అంకన్నగూడెం మధ్య బొగ్గుల వాగు ఒక్కసారిగా ఉప్పొంగడంతో రాకపోకలు నిలిచి పోయాయి. గుండెపోటుతో మృతి చెందిన ఏఎస్‌ఐ అంత్యక్రియలకు హాజరయ్యేందుకు వెళ్లిన నల్లబెల్లి పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ మల్లెల నాగేశ్వర్‌రావు వరద ప్రవాహంలో చిక్కుకున్నారు. పందిర్తుక్కల పల్లి గ్రామస్తులు తాళ్ల సహాయంతో ఆయనను రక్షించారు. వరంగల్ రూరల్ జిల్లా చెన్నారావుపేట మండలంలో మున్నేరు వాగు పొంగి ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. లక్నవరం సరస్సు నిండు కుండలా మారింది. మత్తడి పడేందుకు ఒక్క అడుగు దూరంలో ఉంది. పాకాల మాత్రం 19.2 అడుగుల నీటి మట్టానికి చేరుకున్నది. భారీ ఎత్తున వరద వస్తే రామప్ప, పాకాల చెరువులు నిండే అవకాశం లేదు.

పత్తికి ప్రాణం

ఈ వర్షాల వల్ల పత్తికి ప్రాణం వచ్చినట్లు అయింది. వర్షాధార పంటగా పత్తిని పెద్దఎత్తున ఉమ్మడి జిల్లాలో సాగు చేశారు. మొత్తం సాగు విస్తీర్ణంలో సగం పత్తి పంట సాగయింది. ఏపుగా పెరుగుతున్న దశలోనే పత్తికి గులాబీ రంగు పురుగు, పింక్ నల్లి పురుగులు ఇప్పటికే పంటకు నష్టం చేస్తున్నాయి. ఈ వర్షాల వల్ల గులాబీ రంగు పురుగులతో పాటు, పింక్ నల్లి పురుగులు కొట్టుకుపోతాయని వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాకపోతే మరో ఉపద్రవం కూడా పొంచి ఉన్నదంటారు. తేమ వల్ల తెగుళ్ళు వచ్చే అవకాశాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారు. కేవలం పత్తి పంటకే కాదు మొక్కజొన్న, మిరపనారు, పసుపు తదితర పంటలకు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఇలాంటి సమయంలో రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే పంటను కాపాడుకునే అవకాశాలు ఉంటాయని వ్యవసాయ శాస్త్రవేత్త ఉమారెడ్డి అంటున్నారు. లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైడ్, 10 లీటర్ల నీటిలో 2 గ్రాముల ప్లాంటో మైసిన్ పంటలపైన పిచికారి చేయాలంటున్నారు. దీని వల్ల పంటలకు ఎలాంటి తెగుళ్ళు రాకుండా ఉండే అవకాశాలుంటాయని చెబుతున్నారు.

ముదిరిన వరి నారు- దిగుబడి తగ్గకుండా చూడాలి

మరో రెండు రోజులు వర్షం ఇదే విధంగా కురిస్తే చెరువలన్నీ జలకళతో కళకళలాడతాయి. ఇప్పటివరకు నీటి సమస్యవల్ల వరి నాట్లు వేసుకునేందుకు రైతులు ముందుకు రావడం లేదు. ఉమ్మడి జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో ఇంకా వరి నాట్లు వేయాల్సి ఉంది. ఆగష్టు 31 వరకు నాటు వేసుకునే అవకాశం ఉంటుంది కాబట్టి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయాధికారులు అంటున్నారు. ముదిరిన నారు వేసేటప్పుడు మూడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కువ పోచలతో నాటు వేయడం, దగ్గర, దగ్గరగా వేయడం, సిఫారసు చేసిన యూరియా ఎప్పటిలాగా 20 రోజులకోసారి కాకుండా 10 రోజులకోసారి పిచికారి చేయాలి.. దీని వల్ల దిగుబడి తగ్గకుండా ఉంటుందని వ్యవసాయ శాస్త్ర వేత్తలు చెబుతున్నారు.


మానుకోట కస్తూర్బా పాఠశాల చుట్టూ నిలిచి ఉన్న నీటిలోంచి వెళ్తున్న కలెక్టర్ ప్రీతీమీనా


గంగారం తహసీల్దార్ కార్యాలయం కురుస్తుండటంతో గొడుగులేసుకుని విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్


ములుగు-పత్తిపల్లి మధ్యలో ఉప్పొంగి ప్రవహిస్తున్న దబ్బవాగు


చెన్నారావుపేట మండలంలోని గురిజాలలో రోడ్డుపై ప్రవహిస్తున్న వరదనీరు


హన్మకొండలో జలమయమైన శ్రీదేవి మాల్ రోడ్


జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న మోరంచ వాగు


ఏటూరునాగారం మండలం రామన్నగూడెం పుష్కరఘాట్ వద్ద పెరుగుతున్న గోదావరి


జనగామ బస్టాండ్ ప్రాంగణంలో నిలిచిన వర్షపు నీరు


మహబూబాబాద్‌లో మున్నేరువాగు ప్రవహిస్తున్న దృశ్యం


జనగామ అంబేద్కర్ బ్రిడ్జి కింద నీరు నిలవడంతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


నిండుకుండలా పాకాల సరస్సు

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

అంతర్జాతీయం

పోలియో రహిత దేశంగా సోమాలియా

ప్రపంచ ఆరోగ్య సంస్థ సోమాలియాను పోలియో రహిత దేశంగా ఆగస్టు 13న ప్రకటించింది. మూడేళ్లగా సోమాలియాలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాలేదు. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఆఫ్ఘనిస్థాన్, నైజీరియా, పాకిస్థాన్‌లలో మాత్రమే పోలియో కేసులు నమోదవుతున్నాయి. సోమాలియాలో చివరిగా 2014లో పోలియో కేసు నమోదైంది. సోమాలియాను పోలియో రహిత దేశంగా ప్రకటించినా వ్యాధికి గురయ్యే అవకాశాలు ఉన్నందువల్ల టీకాలను నిరంతరం అందించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది.

బార్సిలోనాలో ఉగ్రదాడి



స్పెయిన్‌లోని బార్సిలోనాలో ఆగస్టు 17న ఉగ్రవాదులు జరిపిన దాడిలో 13 మంది మరణించారు. బార్సిలోనాలోని లస్ రంబ్లస్ రహదారిలో ఉగ్రవాదులు వ్యానుతో పాదచారుల పైకి దూసుకెళ్లడంతో పలువురు గాయపడ్డారు. దాడి తమ పనేనని ఐసిస్ ఉగ్రవాద సంస్థ ప్రకటించింది. పోలీసులు ఐదుగురు ఉగ్రవాదులను కాల్చి చంపారు. పర్యాటకులు, జనసంచారంతో ఉండే ఈ దారిని దాడికి ఉగ్రవాదులు ఎన్నుకొన్నారు. 2004లో స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో అల్‌ఖైదా ప్రేరేపిత ఉగ్రవాదులు రైళ్లలో పేలుళ్లకు పాల్పడటంతో 191 మంది మరణించారు.

అమెరికా ఉగ్ర జాబితాలో 'హిజ్బుల్ ముజాహిదీన్'

కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న హిజ్బుల్ ముజాహిదీన్‌ను విదేశీ ఉగ్రవాద సంస్థగా అమెరికా ప్రకటించింది. హిజ్బుల్ అధిపతి సయ్యద్ సలావుద్దీన్‌ను రెండు నెలల క్రితం అంతర్జాతీయ ఉగ్రవాదిగా అమెరికా ప్రకటించింది. 1989లో ఏర్పాటైన హిజ్బుల్ కశ్మీర్‌లో పెద్ద ఉగ్రవాద సంస్థల్లో ఒకటి. తాజా ప్రకటనతో ఆ సంస్థకు నిధుల సమీకరణ కష్టతరం కానుంది. ఆంక్షల కారణంగా హిజ్బుల్‌పై చట్టపరమైన సంస్థలు చర్యలు చేపట్టడానికి వీలుంటుంది.

డబ్ల్యూహెచ్ఒ రాయబారి మిల్కాసింగ్

పరుగుల వీరుడు మిల్కాసింగ్ ప్రపంచ ఆరోగ్య సంస్థ సౌహార్ద రాయబారిగా నియమితులయ్యారు. దక్షిణాసియా ప్రాంతంలో శారీరక శ్రమ పెంపుదల ఆవశ్యకతపై ప్రచారం చేయడానికి మిల్కాను ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపిక చేసింది. ఈ ప్రాంతంలో 2025 నాటికి శారీరక శ్రమ 90 శాతం ఉండేలా, అంటువ్యాధులు కాని రోగాల విస్తృతిని 25 శాతానికి పరిమితం చేసేలా డబ్ల్యూహెచ్ఒ కార్యాచరణ రూపొందించింది. దీనికి ప్రచార కర్తగా మిల్కాను నియమించింది.

జాతీయం

రికార్డు స్థాయిలో ఆహార ధాన్యాల దిగుబడి

దేశంలో ఆహార ధాన్యాల దిగుబడి 2016-17 సంవత్సరంలో రికార్డు స్థాయిలో నమోదైంది. 2016-17 మొత్తం 27.56 కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు ఉత్పత్తి అయినట్లు కేంద్రం ఆగస్టు 16న ప్రకటించింది. 2015-16లో 25.17 కోట్ల టన్నుల ఆహార ధాన్యాల దిగుబడి వచ్చింది. వరి దిగుబడి 10.41 కోట్ల టన్నుల నుంచి 11.01 కోట్ల టన్నులకు పెరిగింది. గోధుమలు 9.29 కోట్ల టన్నుల నుంచి 9.83 కోట్ల టన్నులకు, పప్పు ధాన్యాలు 1.63 కోట్ల టన్నుల నుంచి 2.29 కోట్ల టన్నులకు పెరిగింది. చెరకు ఉత్పత్తి 11.98 శాతం మేర పడిపోయింది. పత్తి ఉత్పత్తి 3.01 కోట్ల బేళ్ల నుంచి 3.30 కోట్ల బేళ్లకు పెరిగింది.

ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా రాజీనామా



ఇన్ఫోసిస్ సీఈవో విశాల్ సిక్కా తన పదవికి ఆగస్టు 18న రాజీనామా చేశారు. సీఈవోగా తప్పుకొన్న సిక్కాను కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా నియమించారు. తాత్కాలిక సీఈవో & ఎండీగా యూబీ ప్రవీణ్ రావును నియమించారు. 2014 జూన్ 12న సిక్కా ఇన్ఫోసిస్ సీఈవో & ఎండీగా బాధ్యతలు చేపట్టారు. 1986లో ఇన్ఫోసిస్‌లో చేరిన ఆయన ప్రస్తుతం చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సీఐఐ నేషనల్ కౌన్సిల్, నాస్కామ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రవీణ్ సభ్యుడిగా ఉన్నారు. ఇన్ఫోసిస్ బీపీవోకు కూడా ప్రవీణ్ చైర్మన్.

పురస్కారం

శంకర్‌రావుకు రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకం

ఛత్తీస్‌గఢ్ పోలీస్ జవానుకు ఈ ఏడాది అత్యున్నత పోలీస్ పురస్కారం లభించింది. కమాండర్ శంకర్‌రావుకు మరణానంతరం 'రాష్ట్రపతి పోలీస్ శౌర్య' పతకాన్ని ప్రకటించారు. 2015లో నక్సల్స్‌తో జరిగిన పోరులో ఛత్తీస్‌గఢ్ పోలీస్ ప్లటూన్ కమాండర్ శంకర్‌రావు ప్రాణాలు కోల్పోయారు. పోలీస్ విభాగంలో అత్యున్నత పురస్కారంగా భావించే రాష్ట్రపతి పోలీస్ శౌర్య పతకాన్ని పొందారు.

ఐదుగురికి 'కీర్తిచక్ర'

శాంతి సమయంలో సైనికులకు ఇచ్చే రెండో అత్యున్నత పురస్కారం 'కీర్తిచక్ర'కి ఈ సారి ఐదుగురిని ఎంపిక చేశారు. వీరిలో ముగ్గురికి మరణానంతరం ప్రకటించారు. వారిలో గూర్ఖా రైఫిల్స్‌కి చెందిన హవాల్దార్ గిరిస్ గురుంగ్, నాగా రెజిమెంట్‌కు చెందిన మేజర్ డేవిడ్ మన్లుం, సీఆర్పీఎఫ్ 49వ బెటాలియన్ కమాండెంట్ ప్రమోద్ కుమార్ ఉన్నారు. గార్వారా రైఫిల్స్‌కు చెందిన మేజర్ ప్రీతం సింగ్, సీఆర్పీఎఫ్ సీనియర్ అధికారి చేతన్‌కుమార్ చీతా కీర్తిచక్ర పొందిన మిగిలిన ఇద్దరు.

క్రీడలు

బల్గేరియా ఓపెన్ విజేత లక్ష్యసేన్



బల్గేరియా ఓపెన్ బ్యాడ్మింటన్ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత యువ క్రీడాకారుడు లక్ష్యసేన్ నిలిచాడు. బల్గేరియా రాజధాని సోఫియాలో జరిగిన టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్లో లక్ష్యసేన్ 18-21, 21-12, 21-17తో క్రోయేషియాకు చెందిన రెండో సీడ్ డుర్‌కిన్ జాక్‌పై గెలిచి టైటిల్ సొంతం చేసుకొన్నాడు. లక్ష్యకు ఇది రెండో అంతర్జాతీయ టైటిల్. గతేడాది ఇండియా ఇంటర్నేషనల్ సిరీస్ టైటిల్‌ను గెలుచుకొన్నాడు. ప్రస్తుతం జూనియర్ ప్రపంచ నెంబర్ వన్‌గా ఉన్న లక్ష్యసేన్‌కు సీనియర్ విభాగంలో ఇది రెండో అంతర్జాతీయ టైటిల్.

శ్రీలంకతో టెస్ట్ సిరీస్ క్లీన్‌స్వీప్



శ్రీలంకతో జరిగిన మూడు టెస్టుల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. విదేశీ గడ్డపై మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన తొలి భారత జట్టుగా కోహ్లీ సేన ఘనత సాధించింది. 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్' శిఖర్ ధావన్‌కు, 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు హర్దిక్ పాండ్యకు లభించింది. చివరి టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగులతో విజయం సాధించింది. తాజా విజయంతో టెస్టు ర్యాంకింగ్‌లో భారత్ 125 పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతోంది.

రోజర్స్ కప్ విజేత అలెగ్జాండర్

వింబుల్డన్ గెలిచి మంచి ఫామ్‌లో ఉన్న రోజర్ ఫెదరర్‌ను రోజర్స్ కప్ ఫైనల్లో జర్మనీ యువ ఆటగాడు అలెగ్జాండర్ జ్వెరెవ్ ఓడించాడు. మాంట్రియాల్‌లో జరిగిన ఫైనల్లో జ్వెరెన్ 6-3, 6-4 తేడాతో ఫెదరర్‌ను ఓడించి కప్ గెలుచుకొన్నాడు. ఈ విజయంతో అలెగ్జాండర్ ప్రపంచ టెన్నిస్ ర్యాంకింగ్స్‌లో ఏడో స్థానానికి చేరుకొన్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

కారప్పూస, బూందీ, మురుకులు, మిక్చర్ వంటి సంప్రదాయ చిరు ఆహార పదార్థాలు; ఆలు చిప్స్, ఫ్రెంచి ఫ్రైస్, కుర్‌కురే, ఫ్రెయామ్స్ వంటి ఆధునిక టైంపాస్ స్నాక్స్ గురించి మనందరికీ తెలుసు. వీటిలో కొన్ని వంటనూనెలో ఫ్రై చేసినవి కాగా మరికొన్ని ఎక్స్‌ట్రూడెడ్ ఆహార పదార్థాలు. మధ్యాహ్న సమయంలో టీ తోపాటు స్నాక్స్‌గా/ టైంపాస్ స్నాక్స్‌గా వీటిని ఎక్కువగా తింటుంటారు. ఈ ఆహార పదార్థాలు రుచిగా ఉన్నప్పటికీ కొన్ని రకాల అనారోగ్యాలకు కారణమౌతున్నాయి. అందుకే వీటికి ప్రత్యామ్నాయంగా సహజమైన గింజలను లేదా నట్స్‌ను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. జీడిపప్పు, వేరుశనగ గింజలు, బఠాణీలు వంటివి మంచి బలవర్థకమైన

మిక్స్‌డ్ నట్స్ స్నాక్స్



పోషకవిలువలు ఉన్న నట్స్/ గింజలుగా పరిగణించవచ్చు. వీటిలో తక్కువ కార్బొహైడ్రేట్స్, అధిక పీచు పదార్థం, అధిక కేలరీల శక్తితోపాటు అధికంగా అన్‌శాచురేటెడ్ కొవ్వు ఉంటాయి. అందుకే ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా పుష్టిగా ఉంచేందుకు తోడ్పడతాయి. వేరు శనగ గింజల్లో ఉండే మోనోశాచురేటెడ్ ఫాటీ యాసిడ్స్, రక్తంలోని చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడానికి తోడ్పడుతున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. అంతేకాకుండా వీటిలో పుష్కలంగా ఖనిజాలు, విటమిన్లు ఉండటం వల్ల ప్రతిరోజూ పిడికెడు వేరుశనగ గింజలను తినడం ఆరోగ్యానికి మంచిదని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. జీడిపప్పులో అధిక అన్‌శాచురేటెడ్ కొవ్వు, విటమిన్ ఇ, మెగ్నీషియం, జింక్ ఖనిజాలు అధికంగా ఉంటాయి. జీడిపప్పును తినడం వల్ల గుండె సంబంధ వ్యాధులు రాకుండా నివారించవచ్చని, మధుమేహాన్ని కూడా రానివ్వదని పరిశోధకులు తెలియజేస్తున్నారు. బఠానీల్లో ఎముకల వృద్ధికి తోడ్పడే విటమిన్ కె, మాంగనీస్ ఖనిజాలు అధికంగా ఉంటాయి.

